Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

గురువారం 10 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 117 పేజీలు 10 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



స్వర్ణరథంపై ఊరేగిన దేవదేవుడు

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

# సరస్వతీ దేవిగా 'దుర్గమ్మ' దర్శనం

## కుటుంబ సభ్యులతో కలిసి పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ-సూర్య వాస్తవం**



విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో దుర్గమ్మకు పట్టు వస్త్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి సమర్పించారు. ఆయనకు దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కెఎస్.రామారావు, ఆలయ అధికారులు, వేద పండితులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న సీఎం.. ముందుగా ఘాట్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఇటీవల వర్షాలకు ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పరిసరాల్లో దెబ్బతిన్న ప్రాంతాలు, పునరుద్ధరణ తర్వాత ఫోటోలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు. అనంతరం ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ అర్చకులు , దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చిన్నరాజగోపురం వద్ద సీఎం చంద్రబాబు తలకు ఆలయ అర్చకులు పరివేష్టం చుట్టారు. ఆపై మేళతాళాల నడుమ ప్రభుత్వం తరపున దుర్గమ్మకు సతీసమేతంగా సీఎం పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం సరస్వతీ అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. సీఎం చంద్రబాబుతో పాటు దుర్గమ్మను మంత్రులు నారా లోకేష్, ఎంపీ కేశినేని చిన్ని, మంత్రులు కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే సుజన చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు, ఆలయ ఈఓ కేఎస్ రామారావు, దేవాదాయ శాఖ అధికారులు దర్శించుకున్నారు.

**వైభవంగా ఉత్సవాలు...**

కాగా.. ఇంద్రకీలాద్రిపై దేవీనవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు

- మిగతా 2లో..

### ఏపీపీఎస్సీ చైర్మన్‌ను నియమించండి

**ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల**



**అమరావతి-సూర్య వాస్తవం**

ఏపీపీఎస్సీ ఛైర్మన్ నియామకంపై కూటమి సర్కారు నిర్లక్ష్యం వహిస్తోందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అమరావతిలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఒక రాజ్యాంగబద్ధ సంస్థకు నాలుగు నెలలుగా ఛైర్మన్ లేకపోవడం సిగ్గుచేటని మడిపడ్డారు. దేశ చరిత్రలో ఇది తొలిసారని అన్నారు.మీ ప్రక్షాళన రాజకీయాలకు నిరుద్యోగులను బలి చేస్తున్నారని దుయ్యబట్టారు. శ్వేతపత్రాల మీద పెట్టిన శ్రద్ధ.. కమీషన్ బలోపేతంపై పెట్టలేదన్నారు షర్మిల. చైర్మన్ నియామకం జరగక కొత్త నోటిఫికేషన్లు లేవని.. విడుదలైన వాటికి పరీక్షల నిర్వహణ లేదన్నారు. వాయిదా వేసిన గ్రూప్ 1, గ్రూప్ 2, లాంటి పరీక్షలను మళ్ళీ ఎప్పుడు పెడతారో తెలియదన్నారు. ఏపీపీఎస్సీ పరిధిలో 21 రకాల పరీక్షలు పెండింగ్ పడ్డాయంటే ఈ ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందన్నారు.దరాష్ట్రంలోని నిరుద్యోగుల పక్షాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నామని.. తక్షణం ఏపీపీఎస్సీ చైర్మన్ ను నియమించాలాన్నారు. అనంతరం వాయిదా వేసిన పరీక్షలతో పాటు, విడుదలైన నోటిఫికేషన్లకు షెడ్యూల్ ప్రకటన చేయించారన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉండి,

- మిగతా 2లో..

### నేడు నెతన్యాహుతో మాట్లాడనున్న బైడెన్



**గాజా -సూర్య వాస్తవం**

ఇరాన్ దాడుల నేపథ్యంలో నేడు అమెరికా ప్రధాని జో బైడెన్.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ఫోన్‌లో సంభాషించనున్నట్లు మీడియా వర్గాలు తెలిపాయి. బహుశా ఇరాన్‌పై దాడికి సంబంధించిన ఏదైనా ప్రణాళికల గురించి ఇరు దేశాధినేతలు చర్చించనున్నారని అమెరికా అధికారులు తెలిపినట్లు మీడియా వెల్లడించింది. ఇటీవల హిజ్బుల్లా చీఫ్ నస్రల్లాను ఇజ్రాయెల్ హతమార్చింది. దీనికి ధీటుగా ఇరాన్ వరుస క్షిపణి దాడులతో ఇజ్రాయెల్‌కు బదులిచ్చింది. అప్పటినుంచి ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ దాడులు చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే అమెరికా అధ్యక్షుడు బైడెన్.. నెతన్యాహుతో మాట్లాడనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

కాగా, ఉత్తర, మధ్య గాజాలో ఇజ్రాయెల్ దాడుల వల్ల ఒకే కుటుంబానికి చెందిన 9 మందితో సహా కనీసం 12 మంది మృతి చెందినట్లు పాలస్తీనా అథారిటీ అధికారిక వార్తా సంస్థ వఫా బుధవారం వెల్లడించింది. ఇక హిజ్బుల్లా మంగళవారం (అక్టోబర్ 8) ఇజ్రాయెల్‌పై మరో రాకెట్‌ను ప్రయోగించింది. లెబనాన్ సరిహద్దుల్లో ఉన్న వేలాది మంది ఇజ్రాయిలీలను ఇళ్లనుండి వెళ్లగొట్టేందుకు చేస్తున్న చర్యల్లో భాగంగానే హిజ్బుల్లా గ్రూపు దాడి చేసింది.

- మిగతా 2లో..

### హనుమంత వాహనంపై కోదండరాముడు




**తిరుమల-సూర్య వాస్తవం**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరోరోజు బుధవారం హను మంతుడి వాహనంపై కోదండరాముడిని ఊరేగించారు. వాహనం ముందు చెక్క భజనలు, కోలాటం ప్రదర్శించారు. యాత్రికులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. సాయం కాలం బంగారు తేరులో శ్రీవారిని ఊరేగించారు. భజన బృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరుమాడవీధులలో స్వర్ణ రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్, చిన్నజీయర్, ఇఒ జె శ్యామలరావు, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం పాల్గొన్నారు.

### పార్టీ కార్యకర్తలకు భరోసా

## దుష్టసంప్రదాయాన్ని ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందంటూ జగన్ ఆగ్రహం

**అమరావతి-సూర్య వాస్తవం**



మంగళగిరి నియోజకవర్గంలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని.. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలకు పూర్తి భరోసా ఇవ్వాలని భావించామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ నేతలు కార్యకర్తలతో జగన్ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికార దుర్వినియోగంతో కార్యకర్తలకు నష్టం చేస్తున్నప్పుడు కచ్చితంగా భరోసా ఇవ్వానలని.. ఆ ఉద్దేశంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**రెడ్‌బుక్ అనేది ఏమైనా పెద్దపనా..**

ఎప్పుడూ లేని దుష్టసంప్రదాయాన్ని చంద్రబాబు ప్రభుత్వం తీసుకు వచ్చిందని విమర్శించారు. "ఇప్పుడు నేను చేయొద్దని చెప్పినా మా వాళ్లు కూడా బుక్స్ మెయింటెన్ చేయడం మొదలు పెడుతున్నారు. అన్యాయం చేసేవారి పేర్లను, అలాంటి అధికారుల పేర్లను రాసుకుంటున్నారు. అదే సమయంలో మేం గుడ్‌బుక్ కూడా రాసుకోవడం మొదలుపెట్టాం" అని అన్నారు. పార్టీకి మంచి చేసిన వారిని, కష్టపడే వారి పేర్లను కూడా రాసుకుంటున్నామని వారికి తప్పకుండా అవకాశాలు, ప్రమోషన్లు ఉంటాయన్నారు. " పార్టీ పరంగా కొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నాం. అనేక సంక్షోభాలను ఎదుర్కొన్నాం. కోవిడ్ లాంటి మహా సంక్షోభాన్ని ఎదుర్కొన్నాం. ఇప్పుడు పరిస్థితులు ఏంటో మీరు చూడండి. ప్రతి అంశంలోనూ తిరోగమనం కనిపిస్తోంది. వివక్ష, పక్షపాతం కనిపిస్తున్నాయి. ప్రతి ఇంట్లోనూ దీనిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు ఉంటాయి. కష్టాలనుంచే నాయకులు పుడతారు. నన్ను16 నెలలు జైల్లో పెట్టి తీవ్రంగా వేధించారు. అయినా ప్రజల ఆశీస్సులతో మనం ముందడుగు వేశాం" అని పార్టీ నేతల సమావేశంలో జగన్ పేర్కొన్నారు.

### బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట

**- మంత్రి సవిత**



**అమరావతి-సూర్య వాస్తవం**

రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేయడంతో పాటు వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి చర్యలు చేపట్టిందని రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. విజయవాడ గొల్లపూడిలో ఉన్న బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయాన్ని బుధవారం మంత్రి పరిశీలించారు. అనంతరం ఆమె బ్రాహ్మణ కార్పొరేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం కార్పొరేషన్ ద్వారా ఏయే పథకాలు అమలు చేస్తున్నారు? వాటి వల్ల ఎంత మందికి లబ్ధి కలుగుతుందనే విషయాన్ని తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బ్రాహ్మణులకు ఆర్థిక భరోసా కల్పన

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

APPSC
Andhra Pradesh
Public Service Commission

### ఏపీపీఎస్సీ చైర్మన్‌ను
# నియమించండి

(మొదటిపేజీ తరువాయి)
కమీషన్ భర్తీ చేయాల్సిన ఒక లక్ష పోస్టులకు కొత్తగా అనుమతి ఇవ్వాలని, ఆందోళనలో ఉన్న నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన అమే డిమాండ్ చేశారు.

### బ్రాహ్మణ
# సంక్షేమానికి పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)
కోసం 14-19 మధ్య కాలంలో భారతి, భారతీ విదేశీవిద్య, గాయత్రి, వేదవ్యాస, వశిష్ట, ద్రోణాచార్య, చాణక్య, కల్యాణమస్తు, కశ్యప, గరుడ వంటి పది పథకాలను గతంలో అమలు చేసినట్లు తెలిపారు. అర్చకుల వేతనం పెంపు హామీని చంద్రబాబు ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. అర్చకుల గౌరవ వేతనం రూ.7 వేలకు, దూపదీప నైవేద్యం కోసం రూ.3వేలు పెంచుతూ ఇటీవల ప్రభుత్వం జీఓ జారి చేసిందన్నారు

### సీఎం చంద్రబాబు
# స్ట్రాంగ్ వార్నింగ్



**అమరావతి-సూర్య వాస్తవం:** గత ప్రభుత్వ హయాంలో అందరి కంటే తానే ఎక్కువ ఇబ్బంది పడ్డానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. బుధవారం అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. తాను 53 రోజుల పాటు జైల్లో ఉన్నానని గుర్తు చేసుకున్నారు. తనను చంపాలని చూశారనే ప్రచారమూ సైతం జరిగిందన్నారు. జైలు మీద డ్రోన్లు కూడా ఎగుర వేశారని చెప్పారు. తన ప్రతీ కదలిక గమనించటానికి జైలు గదిలో సీసీ కెమెరాలను అమర్చారన్నారు. స్నానానికి కనీసం వేడి నీళ్లు సైతం ఇవ్వలేదని.. అలాగే దోమలు కుడుతుంటే దోమ తెర కూడా ఇవ్వలేదన్నారు.

**తన స్వభావం అది కాదు..**

ఇంత అనుభవించిన తాను.. జైలు నుంచి బయటకు రాగానే.. ముందు కక్ష తీర్చుకోవాలి కదా? కానీ తనది ఆ స్వభావం కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక గత ఐదేళ్లు ఇబ్బందులు పడిన వారి బాధలు సైతం తనకు తెలుసునన్నారు. తప్పు చేసిన ఏ ఒక్కరూ తప్పించుకోలేరని ఆయన గట్టిగా హెచ్చరించారు. సరైన సమయంలో వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ధరలు పెరుగుదల.. సమీక్షిస్తాం**

అలాగే నిత్యావసర ధరలు పెరుగుతున్నాయన్నారు. ఈ ధరలను సమీక్షిస్తున్నామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని ఈ పరిస్థితి వచ్చిందేమో చూడాలన్నారు. ఈ ధరల్ని సమీక్షిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఢిల్లీ ఇన్నిసార్లు వెళ్లటం వల్ల రాష్ట్ర పరిస్థితులు చక్కబడుతున్నాయని వివరించారు. ఇంకా తమ ప్రయత్నాలు తాము చేస్తూనే ఉంటామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### నేడు నెతన్యాహుతో
# మాట్లాడనున్న బైడెన్

(మొదటిపేజీ తరువాయి)
ఇజ్రాయెల్ సైన్యం చేస్తున్న భూతల దాడులను తిప్పికొట్టేందుకు హిజ్బుల్లా గ్రూప్ ప్రయత్నించింది. దక్షిణ లెబనాన్‌లోని చొరబడటానికి ఇజ్రాయెల్ సైన్యం చేసిన రెండుసార్లు ప్రయత్నించింది. ఇజ్రాయెల్ ప్రయత్నాలను తాము తిప్పికొట్టామని హిజ్బుల్లా బుధవారం తెలిపింది.



సత్యసాయి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు
ఎం హెచ్ ఇనాయతుల్లా ను కలిసిన కదిరి సీనియర్ నాయకులు
ఇందాదుల్లా ఖాన్ తదితరులు

### సరస్వతీ దేవిగా
# 'దుర్గమ్మ' దర్శనం



(మొదటిపేజీ తరువాయి)
దర్శనమిస్తున్నారు. అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం కావడంతో ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తారు. సరస్వతి దేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. రాత్రి ఒంటిగంట నుంచి క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. ఉత్సవాల సందర్భంగా అన్ని టిక్కెట్లు రద్దు చేసి, అన్ని క్యూలైన్లలో ఉచితంగా దర్శనం కల్పించారు. అర్ధరాత్రి నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అలాగే ఈరోజు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. కూమార్తె ఆద్యతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో డిప్యటీ సీఎంకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను చూడగానే భక్తులలో ఉత్సాహం ఉరకలేసింది. జై జనసేన జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. అలాగే హోం మంత్రి వంగలపూడి అనిత కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం హోంమంత్రి మాట్లాడుతూ.. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నానని.. ఇంద్రకీలాద్రిపై ఏర్పాట్లు అన్నీ పరిశీలించినట్లు తెలిపారు. క్యూ లైన్‌లో భక్తులతో కూడా మాట్లాడానని.. అందరూ ఏర్పాట్లు బాగున్నాయని ఆనందాన్ని వ్యక్తపరిచారని తెలిపారు. భవానీలకు సంబంధించి ప్రత్యేకమైన క్యూలైన్ మార్గాన్ని ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. సామాన్య భక్తులకు పెద్దపీఠం వేయడం కోసం అంతరాలయ దర్శనాన్ని ఈరోజు నిలిపివేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు కూడా బంగారపు వాకిలిలోనే దర్శనం చేసుకొని వెళుతున్నారని హోంమంత్రి వెల్లడించారు.











### సంచలనం సృష్టించిన పిఠాపురం
# అత్యాచారం కేసులో ఇద్దరి అరెస్టు



**కాకినాడ-సూర్య వాస్తవం**

పిఠాపురంలో సంచలనం సృష్టించిన అత్యాచారం కేసును పోలీసులు ఛేదించారు. బాలికపై లైంగిక వేధింపుల కేసులో ఇద్దరు నిందితులను పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. 16 ఏళ్ల బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన జాన్ అనే వ్యక్తిని సహకరించిన సుబ్బలక్ష్మి అనే మహిళను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈనెల 7న చిన్నారికి మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసిన నిందితులు మాధవపురం డంపింగ్ యార్డుకు తీసుకెళ్లారు. అనంతరం అఘాయిత్యానికి పాల్పడగా.. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే అత్యాచార ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. నిందితులను అరెస్టు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. కాగా ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**అసలేం జరిగిందంటే..**

పిఠాపురం స్టువర్టుపురం ప్రాంతంలో స్థానికంగా ఉండే బాలిక ఈనెల 7న పని నిమిత్తం రోడ్డుపై వెళ్తోంది. అయితే అటుగా ఆటోలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు(జాన్, సుబ్బలక్ష్మి) ఆమెకు కాగితం చూపించి అడ్రస్ అడుగుతున్నట్లు నటించారు. అయితే బాలిక అడ్రస్ చెప్తున్న సమయంలో ఆమె ముఖంపై నిందితులిద్దరూ మత్తుమందు చల్లారు. స్పృహ తప్పిపోయిన ఆమెను వెంటనే ఆటోలో ఎక్కించుకుని పిఠాపురం శివారు మాధవపురం డంపింగ్ యార్టుకు తీసుకెళ్లారు. అక్కడ యువతికి మద్యం తాగించిన జాన్ ఆమెపై పలుమార్లు అత్యాచారానికి ఒడికట్టాడు. అయితే అటుగా వచ్చిన ప్లాస్టిక్ కాగితాలు ఏరుకునే మహిళ వారిని గమనించి స్థానికులు, చిన్నారి కుటుంబసభ్యులకు సమాచారం అందించింది. అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అత్యాచార ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ సైతం మండిపడ్డారు. ఈ నేపథ్యంలో అఘాయిత్యానికి పాల్పడిన ఇద్దరినీ అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. అయితే బాలిక ప్రస్తుతం కోలుకుంటోంది.

# కడప - రాయచోటి - బెంగళూర్ రైల్వే మార్గంపై ముఖ్యమంత్రికి లేఖ

**కడప-సూర్య వాస్తవం:** కడప - రాయచోటి - మదన పల్లి - బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ సత్వరమే పూర్తీ చెయ్యాలనీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కి బహిరంగ లేఖ రాశారు కాంగ్రెస్ నాయకులు తులసీ రెడ్డి. ఇంతకు లేఖలో అయన ఏమి పెర్గొన్నారు అంటే..రాయల సీమ ప్రాంత రైతుల,విని యోగదారుల,అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం 2008-09 రైల్వే బడ్జెట్ లో కడప - రాయచోటి - మదన పల్లి - బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలుమార్గం మంజూరైం దనీ.దని పొడవు 255.40 కిలోమీటర్లు.ఇందులో 205 కిలోమీటర్లు ఆంధ్ర ప్రదేశ్ లో,మిగిలిన 50.40 కిలోమీటర్లు కర్నాటక రాష్ట్రంలో.నిధులలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం,50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించే షరతులతో మంజూరైంది.2008- 09 అంచనాల మేరకు ప్రాజెక్టు వ్యయం రు 3038 కోట్లు.2010 సెప్టెంబర్ మాసంలో అప్పటి రైల్వే మంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారురాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు వెంటనే చెల్లించి రైల్వే శాఖ పనులు పునః ప్రారంభించే టట్లు కృషి చేయాలని ముఖ్యంత్రి చంద్ర బాబు నాయుడు కి తులసీ రెడ్డి బహిరంగ లేఖ లో విజ్ఞాప్తి చేశారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


## సంపాదకీయం

### డ్రాగన్‌ను అడగడుగునా

# అడ్డుకుంటూ..!

భారత్‌కు దాయాది దేశం పాకిస్తాన్ తలనొప్పిగా మారింది. ఉగ్రవాదులను, చొరబాట్లను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ భారత్‌లో అలజడికి ప్రయత్నిస్తోంది. ఐదేళ్లుగా మరో పొరుగు దేశం చైనా కూడా తన చర్యలతో భారత్‌ను కవ్విస్తోంది. తరచూ సరిహద్దులు మారుస్తూ.. మ్యాప్‌లు విడుదల చేస్తోంది. గాల్వన్‌లో అయితే చొరబాటుకు ప్రయత్నించింది. భారత సైన్యం దానిని తిప్పి కొంట్టింది. అప్పటి నుంచి చైనా భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అప్పటి నుంచి భారత్‌ను కవ్విస్తోంది. దీంతో మోదీ కూడా చైనాకు చెక్ పెట్టే చర్యలు మొదలు పెట్టారు. పలు చైనా యాప్‌లను బ్యాన్ చేసి కోట్ల రూపాయల ఆదాయానికి గండి కొట్టాడు. చైనా తయారీ వస్తువుల దిగుమతిపై ట్యాక్స్‌లు పెంచారు. చాలా వరకు దిగుమతులు తగ్గించారు. ఈ నేపథ్యంలో చైనా దొడ్డిదారిన భారత్‌పై నిఘా పెడుతోంది. మనతో సన్నిహితంగా ఉండే, శ్రీలంక, మాల్దీవులను మచ్చిక చేసుకుని సరిహద్దుల్లో నిఘా పెంచుతోంది. ఇక భారత సరిహద్దుల్లో అనేక నిర్మాణాలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా చైనా ఎత్తుకు పైఎత్తులు వేస్తోంది.పొరుగు దేశాలపై నిఘా కోసం చైనా ప్రత్యేకంగా బెలూన్లు తయారు చేసి వినియోగిస్తోంది. తాజాగా ఈ బెలూన్లను కూల్చివేసే అంశంపై భారత వాయుసేన దృష్టిపెట్టింది. దాదాపు 15 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణిస్తున్న వస్తువులను కూల్చడంపై ఎయిర్‌ఫోర్స్ కమాండోలకు శిక్షణ ఇచ్చింది. అత్యంత ఎత్తులో ఉన్న బెలూన్లను కూల్చే ఆపరేషన్‌లో రఫేల్ యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. దీనిలో ఉపయోగించిన బెలూన్లకు పేలోడ్‌ను కూడా అమర్చారు. దీనిని 55 వేల అడుగుల ఎత్తులో ఒక క్షిపణిని ప్రయోగించి కూల్చేశారు. దీంతో గగనతలంల నిదానంగా కదిలే భారీ టార్గెట్లను కూడా కూల్చే సత్తాను భారత్ ఏర్పాటు చేసుకుంది.ఇక డ్రాగన్ కంట్రీ చైనా 2023 నుంచి నిఘా బెలూన్లను ప్రయోగిస్తోంది. అమెరికాలో దక్షిణ కరోలినా గగనతలంల ఓ నిఘా బెలూన్ ప్రత్యక్షమై సంచలనం సృష్టించింది. నాడు అమెరికా యుద్ధ విమానం ఎఫ్?22 సాయంతో దీనిని కూల్చారు. ఆ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై చైనా నిఘా బెలూన్లు కనిపించాయి. భారత్‌లో కూడా త్రివిద దళాల కమాండ్ ఉన్న అండమాన్ నికోబార్ దీవులపైనా కనిపించాయి. మరో వైపు క్వాడ్‌లో ఆతిథ్య అమెరికాతో పాటు భారత్, ఆస్ట్రేలియా, జపాన్‌లకు సభ్యత్వం ఉంది. జో బైడెన్, మోదీతో పాటు ఆస్ట్రేలియా, జపాన్ ప్రధానమంత్రులు ఆంథోని అల్బెనీస్, ఫ్యుమియో కిషిడ ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. సుమారు మూడు గంటల పాటు ఈ సమ్మిట్ కొనసాగింది. పలు అంశాలు ఇందులో చర్చకు వచ్చాయి.సభ్య దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో-పసిఫిక్ రీజియన్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం, ఆరోగ్య భద్రత, విపత్తుల నిర్వహణ, సరిహద్దుల భద్రత, మౌలిక సదుపాయాల కల్పన, వాతావరణ మార్పులు, సైబర్ సెక్యూరిటీ అంశాలపై చర్చించారు.ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తత పరిస్థితులు, ఘర్షణలతో సతమతమౌతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో క్వాడ్ సదస్సు ఏర్పాటు కావడం అత్యవసరమని ప్రధాని మోదీ అన్నారు. సభ్య దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను పరస్పరం గౌరవించుకోవడం, వివాదాలను శాంతియుత వాతావరణంలో పరిష్కారించుకోవడానికి చర్చలే శరణ్యమని చెప్పారు.స్వేచ్ఛా వాణిజ్యం, సమ్మిళిత, సుసంపన్నమైన ఇండో-పసిఫిక్ రీజియన్‌ను నెలకొల్పుకోవాలనేదే క్వాడ్ భాగస్వామ్య దేశాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మిగిలిన దేశాలకు క్వాడ్ ఓ దిక్సూచిగా మారుతుందని మోదీ వ్యాఖ్యానించారు. సమావేశం అనంతరం జో బైడెన్, మోదీ, ఆంటోనీ అల్బెనీస్, ఫ్యుమియో కిషిడ.. జాయింట్ స్టేట్‌మెంట్ విడుదల చేశారు.దక్షిణాసియా రీజియన్‌లో తరచూ సరిహద్దు జలాల్లోకి ప్రవేశిస్తూ ఉద్రిక్తతలకు కారణమౌతోన్న చైనాను అడ్డుకోవడానికి ప్రత్యేకంగా ఓ వ్యవస్థను తెర మీదికి తీసుకుని రావాలని నిర్ణయించారు. క్వాడ్ అట్ సీ షిప్ అబ్జర్వర్ మిషన్‌కు రూపకల్పన చేయాలని ప్రతిపాదించారు. యూఎస్ కోస్ట్ గార్డ్, భారత్ కోస్ట్ గార్డ్, జపాన్ కోస్ట్ గార్డ్, ఆస్ట్రేలియన్ బోర్డర్ ఫోర్స్‌కు ఇందులో భాగస్వామ్యాన్ని కల్పిస్తారు.తీర ప్రాంతాల సరిహద్దు జలాల భద్రత కోసం ఈ తరహా వ్యవస్థ ఏర్పాటు కావడం అనేది ఇదే తొలిసారి.ఇంటర్ ఆపరేబిలిటీని మెరుగుపరచడం, సముద్ర జలాల భద్రతను మరింత పటిష్ట పర్చడం, ఇండో-పసిఫిక్ రీజియన్ పరిధిలో మున్ముందు మరిన్ని జాయింట్ ఆపరేషన్/మిషన్‌లను చేపట్టాలని నిర్ణయించారు.క్వాడ్ భాగస్వామ్య దేశాల మధ్య ఎయిర్‌లిఫ్ట్ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కొత్తగా క్వాడ్ ఇండో-పసిఫిక్ లాజిస్టిక్స్ నెట్‌వర్క్ పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని నిర్ణయించారు. సీ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను ఈ రీజియన్ అంతటా మరింత వేగంగా విస్తరింపజేయడానికి క్వాడ్ పోర్ట్స్ ఆఫ్ ది ఫ్యూచర్ పార్ట్‌నర్‌షిప్‌కు నాంది పలికారు. భారత్ చైనాకు చెక్ పెట్టేలా గగణతలంలో పేల్చే పరిజ్ఞానం సొంతం చేసుకుంది.

### లిక్కర్ షాపులపై సాఫ్ట్ వేర్

# ఇంజనీర్లు మక్కువ

**ఏలూరు-సూర్య వాస్తవం:** ఏపీలో ఇప్పుడు ఎక్కడ చూసినా లిక్కర్ గురించే డిస్కషన్ నడుస్తోంది. పల్లెల నుంచి పట్టణాల వరకూ ఎక్కడ నలుగురు కలిసినా వైన్ షాపుల గురించే మాట్లాడుకుంటున్నారు. లిక్కర్ బిజినెస్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం వేగంగా అడుగులు పడుతున్నాయి. టెండర్ల ప్రక్రియ కూడా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో.. ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. గతంలో మద్యం వ్యాపారంతో సంబంధం లేని వ్యక్తులు టెండర్లు వేస్తున్నారు. ప్రభుత్వం మద్యం దుకాణాలు ప్రైవేటుగా ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించడంతో.. యువత వాటిని దక్కించుకోవడానికి పోటీ పడుతున్నారు. మరోవైపు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, డాక్టర్లు, కాంట్రాక్టర్లు, ఆడిటర్లు స్వయంగా ఎక్సైజ్ ఆఫీసులకు వచ్చి సందేహాలు నివృత్తి చేసుకుంటున్నారు. గతంలో మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు నడిపిన వారే దరఖాస్తులు చేసుకుంటారని అధికారులు భావించారు. కానీ.. తాజాగా వస్తున్న దరఖాస్తులను చూసి ఆశ్చర్యపోతున్నారు. వైన్ షాపుల కోసం ఇంత పోటీ ఉంటుందని ఊహించలేదని చెబుతున్నారు. విజయవాడ నగరం, గుంటూరు నగరం, తాడేపల్లి, మంగళగిరి, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, విశాఖ నగరంలోని వైన్ షాపుల కోసం పోటీ నెలకొందని అధికారులు చెబుతున్నారు. తిరుపతిలో పోటీ తక్కువగా ఉందని తెలుస్తోంది. షాపుల కేటాయింపు ప్రక్రియలో రాజకీయ జోక్యం గురించి కూడా చర్చ జరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో దరఖాస్తులు వేయకుండా స్వయంగా ఎమ్మెల్యేలే ఆదేశాలు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే కొన్ని చోట్ల ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రావడం లేదు. దరఖాస్తు దాఖలుకు ఇంకా 3 రోజుల సమయం ఉందని అధికారులు చెబుతున్నారు.

# పట్టుబిగిస్తున్న నారా లోకేష్

## ఏపీ విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం

**విజయవాడ-సూర్య వాస్తవం**

నారా లోకేష్ పై ప్రత్యర్థులు చేయని ప్రచారం లేదు. కానీ తనకు తానుగా పనితనం నిరూపించుకుని ముందుకు సాగారు లోకేష్. ఈ ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. పోగొట్టుకున్న చోట వెతుక్కున్నారు. గెలిచిన తర్వాత హంగు ఆర్భాటానికి దూరంగా ఉన్నారు. తనకు దక్కిన మంత్రి పదవులను సద్వినియోగం చేసుకుంటున్నారు. తనదైన మార్కు కనిపించేలా చూస్తున్నారు. ముఖ్యంగా ఏపీ విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో విద్యావ్యవస్థలో అనేక లోపాలు వెలుగు చూశాయి. వాటిని సరి చేసే పనిలో ఉన్నారు లోకేష్.నాడు నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామని వైసిపి ప్రజాప్రతినిధులు చెప్పుకుంటూ వచ్చారు.కానీ వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది.పాఠశాలల సర్దుబాటు,విలీన ప్రక్రియతో వేలాది విద్యాసంస్థలు వృధాగా ఉన్నాయి.వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు లోకేష్ ప్రయత్నాలు చేస్తున్నారు.విద్యారంగ సమస్యలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు.సాధారణంగా ముందు ప్రభుత్వ పథకాలకు తర్వాత వచ్చే ప్రభుత్వం మంగళం పలకడం వైసిపి నుంచి ప్రారంభం అయింది.కానీ అందుకు విరుద్ధంగా లోకేష్ విద్యావ్యవస్థలో జగన్ ప్రవేశపెట్టిన పథకాలపై ఫోకస్ పెట్టారు. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలపై ఆరా తీశారు. వాటి చెల్లింపులకు ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల విశాఖలో పర్యటించారు నారా లోకేష్.అక్కడ వివిధ అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో వినతులు స్వీకరించారు. కేవలం లోకేష్ పర్యటన షెడ్యూల్ విశాఖకే పరిమితం అయింది. కానీ అదే సమయంలో శ్రీకాకుళం జిల్లాలోని ఓ పాఠశాల లో భవనం పైనుంచి జారిపడి ఓ విద్యార్థి మృతి చెందాడు. కేవలం నాడు నేడు పథకంలో భాగంగా చేపట్టిన నిర్మాణంలో నిర్లక్ష్యం



మూలంగా ఆ బాలుడు ప్రాణం కోల్పోయాడు. దీనిపై లోకేష్ స్పందించారు. ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా.. శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వెళ్లారు. పాఠశాలల్లో నాడు నేడు భవనాల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.లోకేష్ రాష్ట్ర మంత్రి. ఆపై ముఖ్యమంత్రి తనయుడు. తెలుగుదేశం పార్టీకి భావినేత. కానీ ఇవేవీ లోకేష్ పట్టించుకోలేదు. స్వయంగా పార్టీ శ్రేణులతో మమేకం అవుతున్నారు. రాష్ట్రమంత్రిగా తన శాఖల ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. గెలిచిన వెంటనే తనను గెలిపించిన మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం ప్రజాదర్బారు ప్రారంభించారు. రోజులో కొద్ది గంటలను వారికోసం కేటాయిస్తున్నారు. అయితే అలా ప్రారంభించిన వినతుల విభాగం ఒక్క మంగళగిరి నియోజకవర్గ ప్రజలతో ఆగడం లేదు.రాష్ట్ర నలుమూలల నుంచి వస్తున్న ప్రజలు నేరుగా లోకేష్ కు పత్రాలు అందిస్తున్నారు.అయితే పార్టీలోనూ లోకేష్ మార్క్ స్పష్టంగా కనిపిస్తోంది.గత ఐదేళు ్లగా ఆయన వ్యవహరించిన తీరు కూడా టిడిపి శ్రేణులను ఆకట్టుకుంది.టిడిపి శ్రేణుల సమన్వయంతో సాధించిన ఈ గెలుపుతో.. వారికి న్యాయం చేయాలన్న ప్రయత్నంలో లోకేష్ ఉన్నారు.అందుకే నామినేటెడ్ పోస్టుల భర్తీ బాధ్యతను చంద్రబాబు లోకేష్ కు అప్పగించారు.మున్ముందు లోకేష్ ప్రభుత్వంతో పాటు పార్టీలో యాక్టివ్ రోల్ ప్లే చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# కాంగ్రెస్ వైపు వైసీపీ నాయకులు

**విజయవాడ-సూర్య వాస్తవం**

ఏపీలో కాంగ్రెస్ దూకుడు పెంచిందా.. వైసీపీ లేని లోటును భర్తీ చేసే పనిలో పడిందా.. తిరుమల లడ్డూ వ్యవహారం తర్వాత ఫ్యాన్ పార్టీ డౌన్ ఫాల్ అయ్యిందా?లడ్డూ వ్యవహారం తర్వాత కొందరు వైసీపీ నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.తిరుమల లడ్డూ వ్యవహారంపై గత వైసీపీ ప్రభుత్వం అడ్డంగా దొరికిపోయింది. దాని నుంచి తప్పుకునేందుకు కుంటుసాకులు వెతుకుతోంది. ఒకప్పుడు ఆ పార్టీ నేతలు సీబీఐ విచారణ కావాలంటూ గొంతెత్తారు. చివరకు సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పెషల్ సిట్ వేయడంతో ఆ పార్టీ నేతలకు నోటి వెంట మాట రాలేదు.సింపుల్‌గా చెప్పాలంటే లడ్డూ వ్యవహారంపై తప్పించుకునే ప్రయత్నం చేశారు ఆ పార్టీ అధినేత జగన్. సిట్ లేదు.. బిట్టు అవసరం లేదని తప్పించుకునే ప్రయత్నం చేశారు. లడ్డూ వ్యవహారంపై వైసీపీ నేతలు ఆలోచన పడ్డారు. దీనికితోడు అధినేత ప్రజలకు దూరంగా తాడేపల్లి టు యలహంక ప్యాలెస్‌కు చక్కర్లు కొట్టడంతో ఆ పార్టీ పనైపోయిందనే వాదన క్రమంగా బలపడుతోంది.ఫ్యాన్ పార్టీకి చెందిన నేతలు టీడీపీ కంటే జనసేనలోకి వెళ్లాలని ఆలోచన చేశారు. లడ్డూ వివాదం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దీక్షకు దిగడంతో ఆ తర్వాత సనాతన ధర్మం కాన్సెప్ట్ వెలికి తీయడంతో ఆ పార్టీకి లైఫ్ లేదన్నది కొందరి నేతల అంచనా. ఈ సమయంలో కాంగ్రెస్ ఒక్కటే



మార్గమని భావిస్తున్నారు.ఏపీలో ప్రతీ విషయంపై వైఎస్ షర్మిల తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజల తరపున పోరాడుతూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటున్నారు. వైసీపీ నేతల చూపు ఇప్పుడు ఏపీ కాంగ్రెస్‌పై పడింది. జగన్ కంటే షర్మిల బెటరన్న అంచనాకు వచ్చారు. దీనికితోడు దేశంలో క్రమంగా కాంగ్రెస్ వైపు పవనాలు వీస్తున్నాయి. మోదీ పాలనను గమనించిన ప్రజలు, ఆ పార్టీకి లైఫ్ లేదన్నది కొందరి నేతల ఆలోచన.త్వరలో ఢిల్లీ, మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు ఉంటాయని అంటున్నారు. చాలామంది వైసీపీ నేతలు షర్మిలతో మంతనాలు సాగిస్తున్నారు. తెలంగాణ మాదిరిగానే ఏపీలో హస్తం పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇప్పటికిప్పుడు కాకపోయినా త్వరలోనే కాంగ్రెస్‌లోని వలసలు ఉంటాయని కొందరు నేతలు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.వాస్తవానికి.. అధికారంలో ఉన్న పార్టీలోకి వేరే పార్టీల నేతలు జంప్ కావడం సర్వసాధారణం. అయితే, మొన్నటి వరకు దాదాపు యుద్ధమే చేసిన నేతలు, కార్యకర్తలకు అధికార పార్టీలోకి వెళ్లడానికి ముఖం చెల్లడం లేదని టాక్. వైసీపీపై ప్రజల్లో బాగా వ్యతిరేకత పెరగడం. పార్టీలో తగిన క్రమశిక్షణ లోపించడం.. పార్టీకి నష్టం కలిగించిన నేతలనే మళ్లీ రంగంలోకి దింపడం వంటివి వైసీపీలో కొందరికి ఇబ్బందిగా మారిందట. ప్రతిపక్ష హోదా కూడా లేని పార్టీలో ఉండటం కంటే.. దేశంలో మళ్లీ పుంజుకుంటున్న జాతీయ పార్టీ కాంగ్రెస్‌లోకి వెళ్తే.. తగిన ప్రాధాన్యం దక్కుతుందనే ఆలోచనలో నేతలు ఉన్నారట. ఈ మేరకు షర్మిలాను సంప్రదిస్తున్నట్లు సమాచారం. మరి ఆ నేతలు ఎప్పుడు ఎలా ఝలక్ ఇస్తారో చూడాలి.

# పెద్దల సభకు నాగబాబు

**విజయవాడ-సూర్య వాస్తవం**

ఏపీ నుంచి రాజ్యసభకు ముగ్గురు ఎంపిక కానున్నారు. వైసీపీ నుంచి సిట్టింగ్ సభ్యులు ముగ్గురు రాజీనామా చేసారు. అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలం ఆధారంగా మూడు స్థానాలు కూటమికే దక్కనున్నాయి. ఆ ముగ్గురి స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే విషయంపై కూటమి నేతలు ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఒకటి జనసేన..రెండు టీడీపీకి దక్కనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ క్రమంలో రాజ్యసభకు వెళ్లే ఆ ముగ్గురు ఎవరనే విషయం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తరువాత వరుసగా ఆ పార్టీ నేతలు రాజీనామా చేస్తున్నారు. అందులో భాగంగా రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య, బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేసారు. దాంతో రాజ్యసభలో 11 మంది సభ్యులున్న వైసీపీ బలం ప్రస్తుతం 8కి తగ్గిపోయింది. మరో ఎంపీ సైతం త్వరలో రాజీనామా చేస్తారనే ప్రచారం సాగుతోంది. అటు రాజ్యసభలో కూటమి పార్టీలైన టీడీపీ, జనసేనలకి అసలు ప్రాతినిధ్యమే లేదు. ఇటు శాసన మండలిలో కూటమి సభ్యుల సంఖ్యా బలం తక్కువగా ఉంది. దాంతో కూటమి నేతలుఈ రెండు సభల్లోని వైసీపీ సభ్యులపై ఫోకస్ పెడుతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతుంది.రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన వైసీపీ ఎంపీలు మగ్గురూ బీసీ వర్గానికి చెందిన వారే. ఆ ముగ్గురిలో బీద మస్తానరావు ప్రత్యక్ష రాజకీయాలకు ఎప్పుడో రిటైర్‌మెంట్ ప్రకటించారు. మరో మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ టీడీపీలో చేరడం దాదాపు ఖాయమైందంటున్నారు. ఆర్.కృష్ణయ్య తెలంగాణలో సొంత పార్టీ పెట్టుకునే పనిలో పడ్డారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో టీడీపీ రెండు, జనసేనకు ఒక స్థానం ఖాయమయ్యాయనే ప్రచారంతో?. టీడీపీ నుంచి పలువురు రాజ్యసభ సీట్ల కోసం పోటీ పడుతున్నారు. టీడీపీకి దక్కే రెండు స్థానాల్లో ఒకటి గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌కు దక్కుతుందన్న ప్రచారం జరుగుతుంది. ఆయనతో పాటు అదే కమ్మ సామాజికవర్గానికి చెందిన మాజీ ఎంపీలు కంభంపాటి రామ్మోహన్ రావు, కనకమేడల రవీంద్ర సైతం రేసులో కనిపిస్తున్నారు. మంత్రివర్గంలో అవకాశం దక్కని క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు పేరు సైతం పరిశీలనలో ఉందంటున్నారు మరికొందరు రాజకీయ పెద్దలు. నాలుగో స్థానం కూడా భర్తీ చేయాల్సి వస్తే ఎస్సీ వర్గానికి ఇస్తారని చెప్తున్నారుజనసేనకు దక్కే రాజ్యసభ స్థానంలో



రేసులో మెగా బ్రదర్ నాగబాబు పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. మొన్న జరిగిన ఎన్నికల్లో నాగబాబు అనకాపల్లి నుంచి పోటీ చేయించాలని భావించారు. ఆ స్థానం బీజేపీకి దక్కటంతో నాగబాబు పోటీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. దీంతో ప్రస్తుతం ఆయన పేరు రాజ్యసభ రేసులో ఫోకస్ అవుతుంది. ఇప్పటికే ఎన్నో సార్లు పార్టీ కోసం తనకు రావల్సిన పదవులు నాగేంద్రబాబు వదులు కోవటంతో ఈ సారైనా ఆయనకి తగిన పదవి ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తుంది. మరి ఈ రాజకీయ పరిణామాలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## భక్తిభావాలతోనే మనిషి మనుగడ



**హిందూపురం సూర్య వాస్తవం:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని మంచి మార్గంలో పయనిస్తే మనిషి మనుగడకు సార్ధకతమవుతుందని జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు తలుపుల భార్గవ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో వెలసిన గంగమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల పూజ మహోత్స కార్యక్రమంలోపాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తలుపులు భార్గవ్ మాట్లాడుతూ భక్తి భావాలతో పాటు సామాజిక సేవ గుణలు అలవర్చుకుంటే సమాజం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తలుపుల భార్గవ్ కు ఘనంగా సన్మానం చేశారు.

## పారిశుద్ధ కార్మికులకి దుస్తులు పంపిణీ

### - సీఐ యుగంధర్, పట్రా పుల్లయ్య



**పామిడి,** సూర్య వాస్తవం: పామిడి పట్టణం నందు ఉన్నటువంటి పారిశుద్ధ కార్మికులకు ప్రతి సంవత్సరం దుస్తులు పంపిణీ చేస్తున్నామని పామిడి పట్టణానికి చెందిన పట్రా పుల్లయ్య పేర్కొన్నారు. పట్రా పుల్లయ్య స్వగృహం నందు బుధవారం పరిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ యుగేందర్ పాల్గొని సి ఐ చేతుల మీదుగా పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావంతో మెలగాలని గత 12 సంవత్సరాల నుండి దసరా పండుగ సందర్భంగా పట్రా పుల్లయ్య పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు అందులో భాగంగా మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్రా పుల్లయ్య, పట్రా రత్నమ్మ,పట్రా రాజేష్, పట్రా శీను, పట్రా సన్నీ, పట్రా చిన్ని,బండి రాజేష్, శ్రీరాములు రామంజి మున్నా, నరేష్ నారాయణస్వామి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి మాతగా అవతారమెత్తిన కన్యకాపరమేశ్వరి



**పామిడి, సూర్య వాస్తవం:** మండల పరిధిలో కల్లూరు గ్రామం లో ఉన్నటువంటి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాడు మూలా నక్షత్రమున పురస్కరించుకొని ఏడవ రోజు సరస్వతి మాతగా అవతారమెత్తిన, కల్లూరు గ్రామం నందు కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని రోజు ఒక అలంకరణ చేస్తూ ఉండటం ఆనావాయితీగా భక్తులకు దర్శనమిస్తుంటుంది. అనంతరం భక్తాదులు మాట్లాడుతూ దర్శించుకున్న వారు కోరికలు నెరవేరుతాయి అని భక్తుల విశ్వాసమైన నమ్మకం అని భక్తాదులు తెలియజేశారు.

## తాడిపత్రి అభివృద్ధి కోసం కఠిన నిర్ణయాలు తప్పనిసరి

### - చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తే చర్యలు
### - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి



**అనంతపురం క్రైం సూర్య వాస్తవం:** తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవు అని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.అయన మాట్లాడారు. బై పాస్ రోడ్లలో చెత్త వేస్తే కేసులు నమోదు చేస్తాం. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తే.. దుర్వాసన వెదజల్లి రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. అదేవిధంగా నల్ల బండలలో పాలిష్ వృధా రాళ్లు రోడ్ల పక్కన వేస్తే.. ట్రాక్టర్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు జేసీ ప్రభాకర్ రెడ్డి. చుక్కలూరు రోడ్డు పారిశ్రామిక వాడలో పరిశ్రమల వేస్ట్ రాళ్లు రోడ్డు పక్కన వేస్తే పరిశ్రమలకు కరెంట్ బంద్ చేయిస్తామని తెలిపారు. తాడిపత్రి అభివృద్ధి కోసం తప్పనిసరి పరిస్థితులలో ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు. చుట్టు పక్కల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాడిపత్రి మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచడం కోసమే ఈ నిర్ణయాలు తీసుకున్నట్టు వెల్లడించారు.

# స్కేటింగ్ కోసం ప్రత్యేకంగా గ్రౌండ్ ఏర్పాటు చేస్తాం

- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ
- రాష్ట్రంలో క్రీడలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత




**అనంతపురం స్పోర్ట్స్ సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలో స్కేటింగ్ కోసం ప్రత్యేకంగా గ్రౌండ్ నిర్మాణానికి కృషి చేస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని శ్రీనగర్ కాలనీలో జరిగిన జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రీడల వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతోపాటు, శారీరక దృఢత్వం ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులకు ముఖ్యంగా క్రీడలు ఎంతో అవసరం అని అభిప్రాయపడ్డారు. అనంతపురం నగరంలో స్కేటింగ్ లో పిల్లలు బాగా రాణిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. వీరి కోసం ఒక ప్రత్యేకంగా గ్రౌండ్ కావాలని అభ్యర్థించారని.. కచ్చితంగా మున్సిపాల్టీలో ఎక్కడైనా స్థలం ఉంటే స్కేటింగ్ గ్రౌండ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా మాట్లాడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు



**అనంతపురం వైద్యం, సూర్య వాస్తవం:** అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయం నందు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పైన గ్రామస్థాయి ఆర్గనైజేషన్స్ మరియు గ్రామస్థాయి సమైక్య గ్రూపుల నందు క్షేత్రస్థాయిలోని ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు మరియ సూపర్వైజర్ల ద్వారా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఐసిడిఎస్ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీ యువకులకు, గర్భిణీ స్త్రీలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పి సి పి ఎన్ డి టి ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కాన్ సెంటర్ను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే డిఎంహెచ్ఓ కార్యాలయ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ హై స్కూల్సు మరియు కేజీబీవీలు మరియు ప్రైవేటు మరియు గవర్నమెంట్ విద్యాసంస్థ లందు గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలియజేశారు, క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, క్షేత్ర స్థాయిలో గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ పి సి పి ఎన్ డి టి సెక్స్ సెలక్షన్ నేరమని,ఆడపిల్ల అయిన మగపిల్లడు అయిన సమానమే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు మాట్లాడుతు సోషల్ మీడియాని పూర్తిగా ఉపయోగించుకోవాలని,బస్సులు ముఖ్యంగా ఆటోల వెనుక భాగంలో లింగనిర్ధారణ అవగాహన పోస్టర్స్ అతికించి ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో ఉన్న వివిధ అనుబంధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుప్రభుత్వ సర్వజన ఆసుపత్రి శ్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ పద్మావతి, చిన్నపిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ రవికుమార్ పోలీస్ డిపార్ట్మెంట్ నుండి సి ఐ శ్రీకాంత్, ఆర్ డి టి సంస్థ డాక్టర్ దుర్గేష్, రెడ్స్ సంస్థ భానుజా, డెమో త్యాగరాజు, ఆరోగ్యవిద్య బోధన అధికారి గంగాధర్ ,వేణు, విజయ్, షఫీ, కిరణ్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి పాల్గొన్నారు.

# ఓఎన్‌డీసీ యాప్‌తో అధిక ఆదాయం



**నల్లచెరువు, సూర్య వాస్తవం:** ఓ.ఎన్.డీ.సీ(ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్)తో స్వయం సహాయక సంఘాల సభ్యులకు అధిక లాభాలు ఉంటాయని ఏపిఎం జే.రమణప్ప తెలిపారు.మండల నూతనంగా ఏపీంగా బాధ్యతలు చేపట్టడంతో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎస్.ఈ.ఆర్.పి సీఈవో ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేస్తున్న ఉత్పత్తులను ఆన్లైన్లో పొందుపరిచి వారికి మంచి గిట్టుబాటు ధరను కల్పించేందుకు ఓ ఎన్ డి సి అనే యాప్ ద్వారా ఆన్లైన్ మార్కెటింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మండలంలో అటువంటి స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎవరైనా తయారు చేస్తున్న ఉత్పత్తులను ఆన్లైన్ ద్వారా దేశ నలుమూలలకు చేరే విధంగా ఈ ఓ ఎన్ డి సి యాప్ ఉపయోగపడుతుందన్నారు. గ్రామాలలో ఉత్పత్తి చేసిన వస్తువులకు ఆన్లైన్ బ్రాడ్ కాస్టింగ్ చేయడం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగి మంచి గిట్టుబాటు ధర పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులకు ప్యాకింగ్, బ్రాండింగ్, లోగో వంటివి ఆకర్షవంతంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అటువంటి వాటిపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో సభ్యులు ఉత్పత్తి చేస్తున్న వాటిని గ్రామ సంఘాల సహాయకులు ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎస్ హెచ్ జి సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ తో పాటు సరైన గిట్టుబాటు ధరలను పొందే విధంగా ఈ ఓ ఎన్ డి సి అనే విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా ఇటువంటి ఉత్పత్తులను ఎవరైనా ఎస్ హెచ్ జి సభ్యులు తయారు చేయాలనుకుంటే వారికి మండల సమాఖ్య తరపున రుణాలు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లాలో పోలీసుల విస్తృత తనిఖీలు



అనంతపురం క్రైం సూర్య వాస్తవం: జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పోలీసులు బుధవారం నాడు జిల్లాలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఆపరేషన్ స్వేచ్ఛలో భాగంగా తాడిపత్రి అర్బన్ మరియు యాడికి యు.పి.ఎస్ పోలీసులు ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి వివిధ దుకాణాలపై దాడులు నిర్వహించారు. మైనర్లు కార్మికులుగా ఉండకుండా వారికి భవిష్యత్తు కల్పించడం కోసం విస్తృత తనిఖీలు చేపట్టారు.సి.ఐ లు, ఎస్సైలు ఆయా పరిధుల్లో ఉన్న సమస్యాత్మక ,ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలను సందర్శించి గ్రామస్తులతో సమావేశమయ్యారు. తాజాగా నెలకొన్న సమస్యలను మొగ్గ దశలోనే తుంచేసి గ్రామాల్లో ప్రశాంతత కొనసాగించడమే ధ్యేయంగా పరిష్కారం చూపారు. ఎలాంటి గొడవలు, అల్లర్ల జోలికెళ్లకుండా అందరూ సోదరభావంతో జీవించాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు, మట్కా, అక్రమ మద్యం, ఇసుక, గంజాయి, మరియు పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై కేసులు నమోదు చేశారు.హెల్మెట్, సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా చర్యలు చేపట్టి ఫైన్స్ వేశారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా వల్నరబుల్ ప్రాంతాలలో దాడులు నిర్వహించి ఓపెన్ డ్రింకింగ్ పై చర్యలు తీసుకున్నారు.

## ఉప సర్పంచులకు శిక్షణ




**అనంతపురం, సూర్య వాస్తవం:** మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ ఉప సర్పంచులకు, గ్రామ వార్డు సభ్యులకు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం మొదటి రోజు రెఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంపిటిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, ఈ ఓ ఆర్ డి ఎం. శకుంతల మాట్లాడుతూ గ్రామాలలోని ఉపసర్పంచులు, గ్రామ వార్డు సభ్యులు వారి వారి విధులు,బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఇటువంటి సమావేశాలు సంవత్సరంలో నాలుగు సార్లు నిర్వహిస్తారని తెలిపారు.ఈ సమావేశాలకు ప్రతి గ్రామం నుండి ఉపసర్పంచ్ తో పాటు ఇద్దరు గ్రామ వార్డు సభ్యులు పాల్గొనాల్సి ఉంటుందన్నారు. గ్రామాలలో సమస్యలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటి పరిష్కారానికి కృషి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఇటువంటి సమావేశాలలో అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి వార్డ్ సభ్యులు తీసుకురావాలన్నారు. ప్రతి సమావేశానికి కోరం ఉంటుందని కోరం లేనిదే సమావేశం కూడా నిర్వహించరాదని వార్డు సభ్యుల హోదాను గుర్తు చేశారు.అనంతరం గ్రామాలలో నెలకొన్న సమస్యలను వార్డు సభ్యులను,ఉపసర్పంచులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల ఉపసర్పంచులు గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ ప్రారంభం

## - ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**అనంతపురం బ్యూరో సూర్య వాస్తవం:** సామాన్య ప్రజల కడుపు నింపేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రూపాయలకే నాణ్యమైన భోజనం పెట్టేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్ ను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నిరుపేదలకు పట్టణానికి వివిధ రకాల పనులపై వచ్చినప్పుడు 5 రూపాయలకే కడుపునిండా భోజనం అందిస్తున్నటువంటి ఏకైక పథకం అన్నా క్యాంటీన్ అని కొనియాడినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాటను నిలబెట్టుకున్నారని తెలియజేశారు. భోజనం చేసే వారి కోసం ఫిల్టర్ వాటర్‌ను ఎమ్మెల్యే తన స్వంత నిధులు వెచ్చించి తాగునీటి ప్లాంటును ఏర్పాటు చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే అన్న క్యాంటీన్ లో భోజనం



వడ్డించి, అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. సెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సందర్శించారు. అనంతరం గ్రామ ప్రజల కోరిక మేరకు కళ్యాణ మండపానికి సహకారం అందిస్తామని వారు తెలియజేశారు.

# మహాలక్ష్మి ఆలంకారంలో అమ్మవారు



**పులివెందుల, సూర్య వాస్తవం ప్రతినిధి:** మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతూ ఉన్నాయి. బుధవారం ఉదయం మాలేగంగమ్మ దేవాలయంలో మాలే గంగమ్మ తల్లినీ మహాలక్ష్మి దేవిగా అలంకరించి పూజలు చేయడం జరిగినది. అమ్మవారు మహాలక్ష్మి దేవిగా దర్శనం ఇచ్చారు . ఈరోజు నుండి అనగా 3..9 ..2024 నుండి 12.9.24. వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కావున బ్రాహ్మణ పల్లె గ్రామ ప్రజలు మరియు పట్టణ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించవలసిందిగా నిర్వాహకులు కోరారు. అలాగే పులివెందుల పట్టణంలోని అంకాలమ్మ దేవి ఆలయంలోనూ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలోనూ, కే వేలంవారి పల్లి లోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలోనూ దసరా ఉత్సవాలు నిర్వహిస్తూ ఉన్నారు.

# వైభవంగా బిందె సేవ



**పులివెందుల సూర్య వాస్తవం ప్రతినిధి:** పట్టణములో బుధవారం బిందె సేవా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి సంఘం, దసరా ఉత్సవ కమిటీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్- వనిత క్లబ్, ఆవోపా సలహా సంఘం, వాసవి ఫంక్షన్ హాల్ కమిటీ, ఆర్యవైశ్య వైకుంఠ సేవా కమిటీ, ఆలయ ప్రధాన అర్చకులు శంకర యోగి నవీన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి యేటా దేవి శరన్నవ రాత్రుల కార్యక్రమంలో భాగంగా బిందె సేవా కార్యక్రమం నిర్వహించడం ఆనావయితీ. ఈ క్రమంలో బుధవారం యువకులు నియమ నిష్టలతో ఉపవాసం దీక్షలతో సంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్ కార్యదర్శి పట్టాభి రామయ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు సగళ మహేంద్ర, ఆవోపా అధ్యక్షుడు దినేష్ సంఘ నాయకులు కామిశెట్టి త్రివేణి కుమార్ మిట్ట కరుణాకర్ మిట్ట శ్రీహరి మేడ హరి, వాసవి పంక్షన్ హాలు కమిటీ కార్యదర్శి కాంబోజి గంగాధర, మిట్ట రామ్మోహన్ రావు, మేడ సాయిబాబా, టీచర్ మేడ హరిచంద్ర ప్రసాద్, సుబ్రహ్మణ్యం, పెనుజూరు నాగభూషణ

# సరస్వతీ దేవి అలంకారంలో అంకాలమ్మ తల్లి



**పులివెందుల సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల పట్టణం లోని అంకాలమ్మ తల్లి దేవస్థానంలో బుధవారం అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దసరా ఉత్సవాలు సందర్భంగా భక్తులు సరస్వతి దేవి అలంకారంలోని అమ్మవారిని దర్శనం చేసుకొని కాయ కర్పూరాల సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకటరమణ దేవస్థానం ప్రధాన అర్చకుడు రోడ్ల సురేష్ బాబు, దేవస్థానం చైర్మన్ ప్రసాదు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం బ్యూరో సూర్య వాస్తవం:** పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సూచించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోండి అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోవడం ద్వారా కరెంటు బిల్లులను ఆదా చేసుకోవచ్చున్నారు. ఈ పథకం కింద అన్ని జాతీయ బ్యాంకులు 80 శాతం రుణాలను 7 % వడ్డీతో అందించడం జరుగుతుందన్నారు. కరెంట్ బిల్లుల నుంచి ఉపశమనం పొందేందుకు సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించు కోవాలని, ఈ విషయంపై వినియోగ దారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఏపీఎస్పీడీసీఎల్ డిఈ రామకృష్ణ, ఏఈ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో టపాసులు సీజ్ చేసిన పోలీసులు



**మదనపల్లె సూర్య వాస్తవం:** మదనపల్లెలో పెద్ద ఎత్తున టపాసులను పోలీసులు సీజ్ చేశారు. 1 టౌన్ సీఐ చాంద్ భాషా కథనం. నీరుగట్టుపల్లెలోని ఓ గోడౌన్‌లో పెద్దఎత్తున టపాసులు నిల్వ ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు సీఐ తో పాటు ఎస్ఐ అన్సర్ బాషా, సిబ్బంది వెళ్లి వైసిపి నేత బండి మనోహర్, మరికొందరికి చెందిన గోడౌన్‌లో ఉన్న టపాసులను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి 1టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చా మన్నారు. పట్టుబడ్డ టపాసులు విలువ రూ.1.50 లక్షలు ఉంటాయన్నారు.

# వాల్మీకి విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు



**పులివెందుల, సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల పట్టణంలో ఈనెల 17న జరిగే వాల్మీకి జయంతి ఉత్సవాల్లో భాగంగా వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఇందుకోసం పులివెందుల నియోజకవర్గం లోని ప్రతి గ్రామం లోని వాల్మీకి కుటుంబీ కులను ఇందుకు ఆహ్వానిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. విగ్రహ విష్కరణకు ప్రతి వాల్మీకి తరలిరావాలని వారు కోరారు. ఎన్నో సంవత్సరాల కళా నేటితో నెరవేరునున్నదిని పులివెందులలో ఇంతవరకు వాల్మీకి విగ్రహం లేదని ఈ కలను నెరవేరుతున్న వేళ ప్రతి వాల్మీకి ఆనందంతో పాల్గొనాలని వారు కోరారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరు కూడా ఈ విగ్రహావిష్కరణకు రావాలని జయంతి రోజు వేడుకలలో వాల్మీకి మహర్షి కి కాయ కర్పూరాలు సమర్పించి నైవేద్యాలు స్వీకరించాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేయని లిఫ్ట్



**కడప సూర్య వాస్తవం:** లిఫ్ట్ పనిచేయలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, మెకానిక్ కూడా రాలేనే పరిస్థితి ఉంది, అక్కడ వచ్చిన ప్రజలే హడావుడిగా వచ్చి చూసి ఎటువంటి ఇబ్బందులు కాకుండా చూసు కుంటున్నారు.

# ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**అనంతపురం క్రైం సూర్య వాస్తవం:** అనంతపురం ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని బుధవారం స్థానిక కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో మున్సిపల్ కార్మికులకు ఎటువంటి అవసరం వచ్చినా ఏమైనా సమస్య వచ్చిన తనను సంప్రదిస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం అజయ్ బాబు మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణలో ఇంతకంటే బలంగా అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలాగా కార్యాలయం నుంచి పనులు జరుగుతాయని, ఆ విధంగా అందరికీ అంబేద్కర్ ఆశయాలు కొనసాగింపు దిశగా సేవలందించడానికి ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తిరుపాల్, ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్ బాబు, కార్యదర్శి జే పెద్దన్న, సహాయక కార్యదర్శి ఎస్ వెంకట నరసయ్య, కోశాక అధికారి ఎం ఓబులేసు, కార్యవర్గ సభ్యులు ఎం చిన్న వన్నూరప్ప, జి కొండన్న, ఎస్ రామాంజనేయులు, ఎం కుల్లాయప్ప, ఎం రాఘవేంద్రరావు, ఎం.శశికాంత్, ఎం కులాయప్ప, పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోని కలిసిన బీజేపీ నాయకులు



**పామిడి, సూర్య వాస్తవం:** బుధవారం నాడు పామిడి ఇంచార్జ్ ఈశ్వర్, ఆర్.ఆర్ రమేష్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం ఎంపీడీఓ కార్యాలయంలో నూతన ఎంపీడీఓ తేజోష్ణ, ఈఓ ఆర్ డి రాజేంద్ర కృష్ణ కుమార్ ని ఎం ఆర్ ఓ నీ మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మండల అధ్యక్షుడు చౌహన్ అంజి నాయక్ నాయకులు బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రైజింగ్ రాజశేఖర్ గౌడ్ పామిడి మండల బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పూజారి లక్ష్మీదేవి, రమేష్. పురుషోత్తం అది జగన్ కలిసి పుష్ప గుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఎమ్మెల్యేకు సన్మానం

## - ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్



**మైదుకూరు సూర్య వాస్తవం:** దసరా ఉత్సవాల్లో భాగంగా మైదుకూరు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయమును సందర్శించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దసరా ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ను, తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్, సభ సభ్యులు స్వాగతం పలికారు.వాసవి దేవిని దర్శించుకుని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఆర్య వైశ్య సభ ప్రతినిధులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ధనపాల జగన్ పాల్గొన్నారు.

# టీడీపీ భక్తుడు తిరుమల పాదయాత్ర



**నందలూరు సూర్య వాస్తవం:** అక్టోబర్ 10, టీవీ పురం గ్రామంలో తుంగ నాగరాజు అనే యువకుడు గత ఐదు సంవత్సరముల నుండి టిడిపికి ఒక భక్తుడుగా అనేక దేవాలయాలను కాలినడక వెళ్లి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలని అనేక దేవుళ్ళను పూజించినారు. ఈ దినము బేస్తవారము జరిగిన ఐదు సంవత్సరాలలో చేసిన పూజలు ఫలించినాయని శ్రీ ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని పాదయాత్రగా తన గ్రామం నుండి తన ఒక్కడే గోవింద మాల ధరించి వెళ్లడం జరిగింది. ఆయనకు నందలూరు బస్టాండ్ కూటమి సభ్యులు ప్రవీణ్ .శివ .గంగాధర్. రాజా .నువ్వుల రమణయ్య. అనేకమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయనకు పండ్లు పానీయాలు ఇచ్చి స్వాగతం పలికినారు.

# నేడు ఆధార్ స్పెషల్ డ్రైవ్

**ప్రొద్దుటూరు సూర్య వాస్తవం:** జాతీయ తపాలా వారోత్సవాల సందర్భంగా గురువారం తపాలా శాఖ ఆధ్వర్యంలో అంత్యోదయ దివస్ సందర్భంగా ఆధార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పోస్టల్ సూపరిండెంట్ జి. కిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రొద్దుటూరు ప్రధాన తపాలా కార్యాలయం, హెూమస్ పేట తపాలా కార్యాలయం, పులివెందుల, మైదుకూరు ప్రధాన తపాలా కార్యాలయాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు ఈ డ్రైవ్ ఉంటుందని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సక్రమంగా నిత్యావసర సరకుల పంపిణీ

**మైదుకూరు సూర్య వాస్తవం:** మైదుకూరు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు రెవెన్యూ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ పంపకంలో చాలా దారుణంగా ప్రవర్తించింది. బ్యాక్లాగ్ ఇవ్వని పాత డీలర్ల పై రికవరీ చేసి చర్యలు తీసుకోవాలి. బియ్యం గోడౌన్ లో రేషన్ డీలర్లకు తరుగు ఇవ్వకుండా బియ్యం ఇస్తే ఉపేక్షించేది లేదు. ప్రభుత్వం బియ్యం తక్కువ ఇస్తేరేషన్ డీలర్లు పంపిణీ చేయొద్దు అలా చేయడం వల్ల కొంతమంది ప్రజలకు ఇచ్చి మరికొందరికి ఇవ్వకుంటే ప్రభుత్వంకు చెడ్డ పేరు వస్తుంది. రేషన్ డీలర్లు ప్రజలకు సక్రమంగా పంపిణీ చేయకపోతే ఉపేక్షించేది లేదు అని, అలాంటి డీలర్లను వెంటనే తొలగించి మరొకరికి అవకాశం కల్పిస్తాను అని రేషన్ డీలర్లు బ్యాక్లాగ్, సంచి, తరుగు, పలు సమస్యలు పరిష్కరించాలన్నారు. రేషన్ దుకాణం మార్పు జరిగినప్పుడు ఈ పాస్లో స్టాకు భౌతికంగా ఉన్న స్టాకును చూసుకొని మార్పు చేసి ఉంటే సమస్య ఉండేది కాదు. పాత డీలర్ల నుండి బ్యాక్లాగ్ ను రికవరీ చేసి సమస్యను పరిష్కరిస్తాం అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రమోహన్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వీఆర్ఏల సంఘ అధ్యక్షులుగా ఖాదర్ బాషా



**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులుగా ఎస్.ఖాదర్ భాషా బుధవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో నూతన మండల కమిటీ ద్వారా ఎన్నుకోబడ్డారు. ప్రధాన కార్యదర్శిగా గోవిందస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. మండల తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో చిత్తూరు జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు కోదండన్ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బంగారు పాల్యం మండల వీఆర్ఏల కమిటీ ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, కోశాధికారిగా జీవరత్నం, కార్యదర్శిగా నాగరాజులను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు ఖాదర్ భాషా మాట్లాడుతూ, వీఆర్ఏల ప్రధాన సమస్యలు జీతాల పెంపుదల ప్రమోషన్ల గురించి ప్రత్యేక పోరాటం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి దేవి అలంకరణతో వజ్రాలపురం బోయకొండ గంగమ్మ



**బంగారు పాల్యం సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం 7వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఉదయదారులుగా వరలక్ష్మి (మోక్షగుండం ) శ్రీనివాస శర్మ (డ్రైవర్ స్వామి) తగ్గువారిపల్లె వారు అమ్మవారికి అలంకరణలు చేసి వారి కుటుంబం తరఫున మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి అన్నప్రసాదాలు చేపట్టారు. చుట్టుపక్కల వారు అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బుస్సా నాగరాజు గౌడ్, రాజేంద్ర నాయుడు శివలింగయ్య రామ్మూర్తి నాయుడు సుబ్బానాయుడు వేణుగోపాల్ నాయుడు శంకరయ్య తులసి మురళి ఆలయ మేనేజర్ మొగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వెంకటాపురంలో సీసీ రోడ్డు పనులు



**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తంబుగాని పల్లి పంచాయతీ కొత్త వెంకటాపురం గ్రామంలో, క్వారీ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ప్రభుత్వ వాటర్ ట్యాంక్ నుండి నాగాలమ్మ గుడి వరకు ఐదు లక్షల రూపాయలతో 120 మీటర్లు సిమెంట్ రోడ్డును పూర్తి చేసినట్లు మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా క్వారీ మోహన్ నాయుడు మాట్లాడుతూ, తమ గ్రామం లోని రోడ్లు గతంలో బురదమయంగా ఉండేదని, ఎన్నిసార్లు గత ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోలేదని ప్రస్తుత టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక తమ గ్రామానికి ఒక కల ఏర్పడిందని, తమ గ్రామ అభివృద్ధి పనులకు సహకరించిన పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ కు, మండల అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడుకు తమ కొత్త వెంకటాపురం గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏ ఇ ఇ గోవర్ధన్ కృష్ణ, టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు, గోపాల్ నాయుడు, తిరుమల నాయుడు, వరప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

## చిన్నారి దొడ్డి గ్రామంలో పొలం పిలుస్తోంది




**శాంతిపురం సూర్య వాస్తవం:** శాంతిపురం మండల పరిధిలోని బుధవారం చిన్నారి దొడ్డి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ అధునాతన సాంకేతిక ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. పంటలలో చీడపీడల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. జీవో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ ప్రతి రైతు కుటుంబంలో పేరిట తోటలలో పెంచుకోవడం చాలా అవసరమని రైతులకు తెలియజేశారు. పట్టు పరిశ్రమ శాఖ ద్వారా అందించే సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామాలలో పలురకాల పంటలను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.వో అప్పోజీ, రైతు సేవ కేంద్రాల సిబ్బంది, బి.ఎన్. ఎఫ్ సిబ్బంది, స్థానిక సర్పంచ్, స్థానిక నేతలు శ్రీనివాసులు రెడ్డి, చలపతి, జయప్ప, రైతులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఇక్బాల్‌కి ఘన సన్మానం



**ప్రొద్దుటూరు సూర్య వాస్తవం:** సద్భావన సేవా సంఘం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిన్నా రోడ్డు లోని ఎంపీజే కార్యాలయంలో దువ్వూరు నూతన తహసిల్దారుగా నియమితులైన ఎండి ఇక్బాల్ ని ఘనంగా సన్మానించిన సంస్థ సభ్యులు గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి, అధ్యక్షులు అల్లా బకాష్, సెక్రటరీ లక్ష్మిరెడ్డి,ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, కింగ్ బాష సన్మానించారు. అనంతరం సన్మాన సభ కార్యక్రమం లో ఇక్బాల్ మాట్లాడుతూ 1989లో నుంచి రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఎంతో నమ్మకంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొంది అంచల అంచెలుగా ఎదుగుతూ వచ్చిన తనకు ప్రస్తుతం ప్రభుత్వం దువ్వూరు తాసిల్దారుగా నియమించడం జరిగిందని వివరించారు. పదవులు హోదాలు వస్తూ ఉంటాయి కానీ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తీరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా రంగము అలవర్చుకున్నప్పుడే జీవితం సాఫల్యం అవుతుందని అన్నారు. ముఖ్యంగా యువత మంచి చదువులు చదివి మంచి ఉద్యోగస్తులై ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు. కానీ ఈమధ్య యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు మెజార్టీ శాతం బానిసలు అవుతున్నారు కావున యువత భవిష్యత్తు ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచి వారిని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఈ సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేసిన సద్భావన సేవా సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు టప్పా మహబూబ్ షరీఫ్, చంద్రశేఖర్, సయ్యద్, ఇస్మాయిల్, సత్తార్, రహమతుల్లా, జేఐహెచ్ అధ్యక్షులు షఫీ పాల్గొన్నారు.

## వైభవంగా బిందె సేవ మహోత్సవం



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** దసరా ఉత్సవాల నిర్వహణలో దేశ వ్యాప్తంగా మైసూరు తర్వాత స్థానంలో నిలుస్తూ రెండో మైసూరు గా పేరు గడించిన ప్రొద్దుటూరు పట్టణంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజు బుధవారం ఉదయం అమ్మవారికి బిందె సేవ మహోత్సవం నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల, పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం, పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయం, లలితాదేవి రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయం, శాస్త్రి నగర్ లోని రాజరాజేశ్వరీ దేవి ఆలయం, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి ఆలయం, సాయినాథాలయం, సూపర్ బజార్ రోడ్డు లోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో, రామేశ్వరం లోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో, గౌరమ్మ కట్ట, పెద్దమ్మ తల్లి ఆలయం, వినాయక నగర్ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఉదయం ఆలయ మూలవిరాట్టులకు విశేష పూజలు హోమాలు నిర్వహించారు. అనంతరం మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారికి బిందె సేవ మహోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం చెన్నకేశవస్వామి ఆలయంలో, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. పట్టణ పురవీధులలో సాగిన బిందె సేవ గ్రామోత్సవంలో ప్రజలు భాగస్వాములై కాయ కర్పూరం సమర్పించి, తమను, తమ కుటుంబాలను కాపాడాలని వేడుకున్నారు.

## సరస్వతీ మాతా..కరుణించు..!



**ప్రొద్దుటూరు సూర్య వాస్తవం:** సరస్వతీ మాతా... కరుణించు... అంటూ బుధవారం ప్రొద్దుటూరు పట్టణ వాసులు అమ్మవారిని స్తుతించారు. పట్టణంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజు బుధవారం పట్టణంలోని మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల, పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం, పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయం, లలితాదేవి రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయం, శాస్త్రి నగర్ లోని రాజరాజేశ్వరీ దేవి ఆలయం, వైఎంఆర్ కాలనీలోని సత్య నారాయణ స్వామివారి ఆలయం, సాయి నాథాలయం, సూపర్ బజార్ రోడ్డు లోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో, రామేశ్వరం లోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో, గౌరమ్మ కట్ట, పెద్దమ్మ తల్లి ఆలయం, వినాయక నగర్ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో సప్తమి సందర్భంగా సరస్వతి దేవి అలంకరణ నిర్వహించారు. ముందుగా ఉదయం ఆలయాలలో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. బిందె సేవ మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం అమ్మవార్లకు సరస్వతి దేవి అలంకరణ నిర్వహించి భక్తుల సందర్శనకు వుంచారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కన్యకా పరమేశ్వరీ సరస్వతీ దేవీ అలంకారంలో దర్శనం

### - బిందె సేవలో పాల్గొన్న ఆర్యవైశ్య యువకులు



**దువ్వూరు సూర్య వాస్తవం:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజున బుధవారం అమ్మవారు సరస్వతీదేవీ (బిందె సేవ) అలంకారం లో భక్తులను కటాక్షించారు. దువ్వూరు వాసవీ కన్యకాపరమేశ్వరిదేవీ ఆలయంలో ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహమూర్తిశర్మ ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే యువకులంతా కలిసి బిందె సేవా కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామంలో ప్రతి ఒక్కరు అమ్మవారికి కాయ, కర్పూరం చెల్లించుకున్నారు. సాయంత్రం సరస్వతి దేవి అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారిని వివిధ రకాల పూలతో, ప్రతిమలతో ఆకట్టుకునేలా అలంక రించారు. ఆలయ ప్రాంగణాన్ని పచ్చని మొక్క లతో సుందరంగా తీర్చిదిద్దడంతో భక్తులు తిలకించి పులకించిపోయారు. అమ్మవారిని దర్శించుకుని తమను కాపాడమంటూ శరణువేడారు. వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదం అందించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆరవేటి సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు లింగం పట్టాభిరామయ్య, వివి స్వామి, ఆరవేటి రవీంద్ర, ఉపాధ్యక్షులు యాదళ్ల రామకృష్ణ, కార్యదర్శి దేవతి రాము, ఈ పూరి సత్యనారాయణ, రవ్వ అశోక్, వాసవి క్లబ్ అధ్యక్షులు దేవతి ఉపేంద్ర, ఆర్యవైశ్య సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణయ్యను సన్మానిస్తున్న నాయకులు



**దువ్వూరు సూర్య వాస్తవం:** ఎస్టియు ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి ఎస్టియు సీనియర్ నాయకులు సూరే కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. గురువారము మండల కేంద్రమైన దువ్వూరులో ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి దువ్వూరులోని ఎస్టియు నాయకులతో కలిసి ఉపాధ్యాయల సమస్యల పై చర్చించారు. అనంతరం ఎస్టియు సీనియర్ నాయకులు విశ్రాంత సీనియర్ ఉపాధ్యాయులు సూరే కృష్ణయ్యను శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు చిరిపిరెడ్డి వీరారెడ్డి, రమేష్ బాబు, అంజాద్ భాష, షాకీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## బుక్కన వైష్ణవి మృతి అత్యంత బాధాకరం

### - వైష్ణవి మృతికి సంతాపం వ్యక్తపరిచిన రెడ్యం సోదరులు



**మైదుకూరు సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం, దుంపలగట్టు బీసీ కాలనీకి చెందిన బుక్కన శీను కుమార్తె పదో తరగతి చదువుతున్న బేబీ బుక్కన వైష్ణవికి ఎంతో భవిష్యత్ ఉందని, చిన్నారి చిన్న వయసులో లివర్ సమస్యతో మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఈ సంఘటనను రెడ్యం కుటుంబం జీవించుకోలేక పోతుందని వైసీపీ నేత ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైసిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. వైష్ణవి మంగళ వారం రాత్రి మృతి చెందింది. ఆ చిన్నారి మృతదేహాన్ని వారి స్వగృహానికి తీసుకొచ్చారు. రెడ్యం సోదరులు మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. కుటుంబం సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. చిన్నారి వైష్ణవి ఆత్మకు శాంతి చేకూరాలని రెడ్యం సోదరులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపీ నేతలు పాల్గొన్నారు.

# 'వేటగాడు' టైటిల్ కోసం ట్రై చేసారు కానీ..!



ఇటీవలి కాలంలో చాలా అనువాద చిత్రాల టైటిళ్లు మారడం లేదు. ఒరిజినల్‌లో ఏ టైటిల్ ని ఉపయోగించారో అదే టైటిల్‌తో ఇరుగు పొరుగు భాషల్లోను సినిమాలను రిలీజ్ చేస్తుండడం ఆశ్చర్యపరుస్తోంది. కొన్నిసార్లు సినిమాలకు సరిగా టైటిళ్లు కుదరకపోవడం ఆశ్చర్యపరుస్తోంది. చాలా సందర్భాలలో ఆశించిన టైటిల్ పై హక్కులు పొందడం కష్టంగా మారుతోంది. ఇప్పుడు అలాంటి సమస్యనే ఎదుర్కొంటోంది వేట్టయ్యాన్. సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన ఈ సినిమా పాన్ ఇండియా కేటగిరీలో అత్యంత భారీగా విడుదలవుతోంది. కానీ దీనికి పొరుగు భాషల్లో టైటిల్ కుదరలేదు. స్థానిక భాషలో మంచి క్యాచీ టైటిల్ తో ప్రజల్లోకి తీసుకెళ్లాలని లైకా సంస్థ భావించినా కానీ అది వీలు పడలేదు.ఈ సినిమా డబ్బింగ్ వెర్షన్‌లు అన్నిటికీ పేరు మార్పు లేదని లైకా ప్రొడక్షన్స్ కంపెనీ ప్రకటించింది. వేట్టైయన్: ది హంటర్ పేరుతోనే అన్ని డబ్బింగ్ వెర్షన్‌లను రిలీజ్ చేస్తామని పేర్కొంది. ముందుగా వేటగాడు టైటిల్ తో తెలుగులో రిలీజ్ చేయాలని భావించారు. అయితే టైటిల్ అందుబాటులో లేదని లైకా వెల్లడించింది. ఈ చిత్రానికి తెలుగు చిత్ర పరిశ్రమలోని ప్రతి వర్గం మద్దతు ఇవ్వాలని ఈ నోట్ లో కోరారు. నిజానికి ధనుష్ నటించిన రాయన్ టైటిల్ మార్పు లేకుండానే విడుదలైంది. వేట్టైయాన్, కంగువ వంటి చిత్రాలను తమిళ టైటిళ్లతో తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నందున తమిళ నిర్మాతలు తెలుగు ప్రేక్షకులను పట్టించుకోవడం లేదని, నిర్లక్ష్యంగా అగౌరవపరుస్తున్నారని ప్రముఖ తెలుగు రచయిత రవి అబ్బూరి ఆరోపించిన నేపథ్యంలో లైకా ప్రొడక్షన్స్ వివరణ ఇచ్చింది. టైటిల్ అందుబాటులో లేకపోవడం వల్లనే ఇలా రిలీజ్ చేయాల్సి వస్తోందని లైకా పేర్కొంది.వెట్టయన్‌లో రజనీతో పాటు, అమితాబ్ బచ్చన్ (తమిళ అరంగేట్రం), ఫహద్ ఫాసిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్, రితికా సింగ్, దుషార విజయన్, వీజే రక్షన్ తదితరులు నటించారు. 33 ఏళ్ల తర్వాత అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ ఈ సినిమా కోసం మళ్లీ కలిసి నటిస్తున్నారు. వారి చివరి చిత్రం 1991లో విడుదలైన హమ్. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించగా, చిత్ర సాంకేతిక బృందంలో సినిమాటోగ్రాఫర్ ఎస్.ఆర్ కతీర్, ఎడిటర్ ఫిలోమిన్ రాజ్ ఉన్నారు. వెట్టయన్ అక్టోబర్ 10న తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో థియేటర్లలోకి రానుంది.

# రెమ్యునరేషన్ తగ్గించినా సినిమాలు రావడంలేదా?

టాలీవుడ్‌లో స్టార్ హీరోలందరితోనూ నటించిన పూజా హెగ్దే, ఒకప్పుడు టాప్ హీరోయిన్లలో ఒకరుగా రాణించింది. అయితే, ఆ తరువాత వరుసగా వచ్చిన ఫ్లాపులు ఆమె కెరీర్‌కు గట్టి దెబ్బ కొట్టాయి. ఇటీవల పలు చిత్రాల్లో నటించినా, బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలు రాకపోవడంతో పూజా కెరీర్‌కి బ్రేక్ పడింది. అలాగే పలు చిత్రాల నుంచి ఆఫర్లు వచ్చినప్పటికీ, ఆమె భారీ రెమ్యునరేషన్ అడగడం వల్ల నిర్మాతలు ఆమెతో సినిమాలు చేయడానికి వెనుకంజ వేశారుగతంలో పూజా హెగ్దే తన సినిమా షూటింగ్ సమయంలో చేసిన డిమాండ్లు కూడా కొన్ని సమస్యలకు కారణమయ్యాయని టాక్ వచ్చింది. ఆమె స్టాఫ్ కూడా పెద్ద మొత్తంలో పే కోరడం, స్టార్ హోటల్ లో ఉండటం వంటి వివిధ విషయాల్లో నిర్మాతలను ఇబ్బందులకు గురి చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. పూజా అప్పుడు పెద్ద స్టార్ హీరోయిన్ గా ఉండటంతో, నిర్మాతలు ఈ ఖర్చులను భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ, ఆ తరువాత వరుసగా వచ్చిన ఫ్లాపులతో పూజా ఇమేజ్ కాస్త తగ్గింది. దీని వల్ల ఆమెకు పెద్దగా ఆఫర్లు రావడం ఆగిపోయింది. టాలీవుడ్ లో పూజా హెగ్దే స్థానంలో పలు యంగ్ హీరోయిన్లు వచ్చి అవకాశాలు దక్కించుకుంటున్నారు. కొన్ని సినిమాల్లో ఆమెను యంగ్ హీరోయిన్‌లతో రీప్లేస్ చేశారు. ఇక పూజా హెగ్దేకు ఆశించినంత పెద్ద ప్రాజెక్టులు కుదరడం లేదనుకున్న కారణంగా, ఆమె తన రెమ్యునరేషన్ తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకుందట.

ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ విజయ్ తో సినిమా చేసేందుకు పూజా తక్కువ రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇది ఆమె సాధారణంగా తీసుకునే పారితోషకం కంటే దాదాపు అర్థం వరకు తక్కువే అని తెలుస్తోంది. అయితే, రెమ్యునరేషన్ తగ్గించినా కూడా, పూజా హెగ్దేకు టాలీవుడ్‌లో పెద్దగా ఆఫర్లు రావడం లేదు. తెలుగు సినీ పరిశ్రమలో నిర్మాతలు ఆమెను కథానాయికగా సెలెక్ట్ చేయడానికి ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో పూజా మళ్ళీ టాలీవుడ్ లో తిరిగి అవకాశాలు పొందాలని చూస్తున్నప్పటికీ, ఆమెకు పెద్దగా ప్రాజెక్టులు రావడం లేదు. ఇప్పటికైనా పూజా తన కెరీర్‌పై కాస్త దృష్టి పెట్టి, కొత్త కథలకు అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. పూజా హెగ్దేకు ప్రస్తుతం కోలీవుడ్‌లో, బాలీవుడ్‌లో పలు ప్రాజెక్టులు ఉన్నా, టాలీవుడ్ లో మాత్రం ఆమెకు ఆశించిన స్థాయిలో అవకాశాలు దక్కడం లేదు. టాలీవుడ్ లో మళ్ళీ సక్సెస్ అందుకోవాలంటే, పూజా మరో మంచి హిట్ కొట్టాల్సిందే.



# ఈ సస్పెన్స్ వీడేది ఎప్పుడంటే..



నందమూరి బాలకృష్ణ 109వ సినిమా ఇప్పుడు ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలను నెలకొల్పింది. ఎందుకంటే మెగాస్టార్ తో వాల్తేరు వీరయ్య తో సాలీడ్ హిట్ కొట్టిన యువ దర్శకుడు బాబీ కొల్లి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమా షూటింగ్ పరంగా శరవేగంగా వెళుతున్నప్పటికి అసలు విషయంలో క్లారిటీ ఇవ్వడం లేదు.ముఖ్యంగా, సినిమా టైటిల్ ఇంకా అధికారికంగా వెల్లడించకపోవడం వల్ల సస్పెన్స్ కొనసాగుతుండగా, అప్డేట్స్ విషయంలో కూడా కొంత నిరాశ ఉంటోందని చెప్పాలి. ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ అప్డేట్స్ పెద్దగా హైలెట్ అవ్వలేదు. ఫస్ట్ లుక్, పోస్టర్ వంటి ప్రాథమిక వివరాలు కూడా రాకపోవడంతో అభిమానులు చాలా కాలంగా అప్డేట్ కోసం ఎదురుచూస్తున్నారు.ఇదిలా ఉండగా, ఇటీవల టైటిల్ రివీల్ చేయాలని ప్లాన్ చేసినట్టు వార్తలు వచ్చినప్పటికీ, కొన్ని కారణాల వల్ల కుదరలేదట. ఇక ఫైనల్ గా దసరా కానుకగా సినిమా టైటిల్‌ను ప్రకటించవచ్చని ఫిల్మ్ సర్కిల్స్‌లో కొన్ని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టైటిల్ పై మరింత సస్పెన్స్ కొనసాగుతోంది. బాలయ్య సినిమా కావడంతో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుండగా, టైటిల్ కూడా పాన్ ఇండియా స్థాయిలోనే ప్రకటించాలని మేకర్స్ అనుకుంటున్నారని వార్తలు వస్తున్నాయి.

# చిరంజీవి ప్లేస్‌లో రామ్ చరణ్..?

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. మరోవైపు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఈ చిత్రాన్ని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేస్తామని నిర్మాతలు తెలిపారు. దీంతో నెల రోజుల గ్యాప్ లో మెగా తండ్రీ కొడుకుల సినిమాలు వస్తున్నాయని అభిమానులు ఖుషీ అయ్యారు. అయితే ఇప్పుడు ఈ సినిమాల విడుదల తేదీలు మారే అవకాశం ఉందంటూ గాసిప్స్ వినిపిస్తున్నాయి.శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'గేమ్ ఛేంజర్' సినిమా చాలా కాలంగా నిర్మాణంలోనే ఉంది. ఎట్టకేలకు షూటింగ్ పూర్తి చేసుకుంది.





# నేడు రెండో టీ20

న్యూఢిల్లీ: భారత పర్యటనలో ఉన్న బంగ్లాదేశ్ జట్టు ఇప్పటి వరకు పెద్దగా పోటీ ఇచ్చింది లేదు. టెస్టు సిరీసను కోల్పోవడంతో పాటు పొట్టి ఫార్మాట్‌ను కూడా పేలవంగా ఆరంభించింది. అటు ఆతిథ్య టీమిండియా మాత్రం రెట్టించిన ఉత్సాహంతో మరో సిరీసపై కన్నేసింది. సీనియర్లకు విశ్రాంతినిచ్చి యువ ఆటగాళ్లతో జట్టును ఎంపిక చేసినా.. బంగ్లాపై తొలి టీ20లో అన్ని విభాగాల్లోనూ పైచేయి సాధించింది. ఈనేపథ్యంలో ఇరు జట్ల మధ్య నేడు కీలక రెండో టీ20 జరుగనుంది. కోచ్ గంభీర్ సొంత మైదానంలో మరో మ్యాచ్ ఉండగానే చక్కటివిజయంతో సిరీస్ అందుకోవాలని సూర్యకుమార్ సేన తాపత్రయపడుతోంది. పర్యాటక జట్టు మాత్రం గెలుపే ధ్యేయంగా బరిలోకి దిగనుంది. ఎందుకంటే ఇక్కడ గెలిస్తేనే సిరీసలో సజీవంగా ఉంటుంది.అన్ని విభాగాల్లోనూ పటిష్టంగా..: ఈ సిరీసలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజూ శాంసన్ ఆకట్టుకున్నాడు. 2015లో అరంగేట్రం చేసినా నిలకడలేమితో జట్టులోకి వస్తూపోతూ ఉన్న సంజూ చక్కటి స్ట్రోక్‌ప్లేతో పవర్‌ప్లేలో చెలరేగాడు. మరో ఓపెనర్ అభిషేక్‌తో కలిసి నేటి మ్యాచ్‌లో మరింత మెరుగైన ప్రదర్శన కనబర్చాలనుకుంటున్నాడు. కెప్టెన్ సూర్యకుమార్ ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగుతుండగా.. హార్దిక్ అటు బంతితో ఇటు బ్యాటుతో రాణిస్తున్నాడు. యువ పేసర్ మయాంక్ యాదవ్ అరంగేట్రంలోనే అదుర్స్ అనిపించుకున్నాడు. అర్ష్‌దీప్ ఆరంభం.. చివర్లో వికెట్లు నేలకూల్చడంతో బంగ్లా స్వల్ప స్కోరుకే పరిమితమైంది. ఇక మూడేళ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మూడు వికెట్లతో వెన్నువిరిచాడు. ఈ మ్యాచ్‌లోనూ అతడు రాణిస్తే బంగ్లా బ్యాటర్లకు తిప్పలు తప్పవు



# గెలవాలి.. అదిరేలా!

## లంకతో భారత్ కీలక పోరు నేడు మహిళల టీ20 వరల్డ్‌కప్

దుబాయ్: మహిళల టీ20 వరల్డ్‌కపలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో మిశ్రమ ఫలితాలను చవిచూసిన భారత్.. సెమీస్ రేసులో నిలవాలంటే భారీ విజయాలతో నెట్ రన్‌రేట్‌ను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ క్రమంలో బుధవారం గ్రూప్-ఎలో శ్రీలంకతో జరిగే మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా హర్మన్‌ప్రీత్ సేన బరిలోకి దిగనుంది. భారీ అంచనాలతో పొట్టికప బరిలోకి దిగిన భారత్.. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో 58 పరుగుల తేడాతో ఘోరంగా ఓడడంతో నెట్ రన్‌రేట్ దారుణంగా పడిపోయింది. ఆ తర్వాతి మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 105 పరుగుల స్వల్ప స్కోరును కూడా కష్టంగా ఛేదించింది. టీమిండియా ప్రస్తుత పరిస్థితికి బ్యాటర్ల వైఫల్యమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. డాషింగ్ ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధాన ధనాధన్ ఆరంభాన్ని అందించలేకపోతున్నారు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో వర్మ 2, 32 పరుగులు చేయగా.. మంధాన 12, 7 రన్స్ మాత్రమే స్కోరు చేసింది. పాక్‌తో మ్యాచ్‌లో మెడ నొప్పితో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన కెప్టెన్ హర్మన్ ఫిట్‌గా ఉన్నట్టు సమాచారం. మందకొడి వికెట్లపై జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్ ధాటిగా ఆడలేకపోవడం మైనసగా మారింది. గత మ్యాచ్‌లో మూడు వికెట్లతో రాణించిన పేసర్ అరుంధతి నుంచి జట్టు అదే తరహా ప్రదర్శనను ఆశిస్తుండగా.. రేణుక నుంచి తగిన సహకారం అవసరం. కాగా, స్పిన్ విభాగానికి ఎంతో కీలకమైన దీప్తి అంతగా ప్రభావం చూపలేక పోవడం ఆందోళన కలిగించే విషయం. గ్రూప్‌లో ఆఖరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో ఆడాల్సి ఉండడంతో అన్ని రంగాల్లోనూ భారత్ మెరుగైన ప్రదర్శన చేయాల్సిందే. మరోవైపు రెండు వరుస ఓటములతో సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకొన్న లంక గెలుపు బోణీ చేయాలనే కసితో ఉంది. బ్యాటింగ్‌లో ఆటపట్టుతోపాటు గుణరత్నె, హర్షిత, నీలాక్షిక అండగా నిలుస్తున్నారు. ఇరుజట్లకూ గెలుపు కీలకం కావడంతో.. మ్యాచ్ రసవత్తరంగా సాగే అవకాశం ఉంది.జట్లు (అంచనా)భారత్: షఫాలీ వర్మ, స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), జెమీమా, రిచా ఘోష్, సజన, దీప్తి, అరుంధతి, శ్రేయాంక, శోభన, రేణుక.శ్రీలంక: విష్మి గుణరత్నె, చమరి ఆటపట్టు (కెప్టెన్), హర్షిత, కవిష, నీలాక్షి, హాసిని, అనుష్క, సుగంధిక, ప్రియదర్శిని, ఇనోక రణవీర, ప్రబోధిని.



# సింధు పరాజయం

వంటా (ఫిన్లాండ్): భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు ఆర్కిటిక్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో పరాజయం పాలైంది. మంగళ వారం జరిగిన సింగిల్స్ తొలి రౌండ్‌లో సింధు 16-21, 10-21తో మిచెల్ లీ (కెనడా) చేతిలో ఓటమి పాలైంది. మరో మ్యాచ్‌లో వరల్డ్ నెంబర్ 23 సుంగ్ షు యున్ (చైనీస్ తైపీ)కి మాళవిక షాకిచ్చింది. పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జ్ ముందంజ వేయగా, సతీష్ కుమార్ ఇంటిముఖం పట్టాడు.





# కరుడు గట్టిన నేరస్తుడు అరెస్టు

- రూ. 6.50 లక్షలు విలువచేసే బంగారు అభరణాలు స్వాధీనం
- కడప ఇన్చార్జి డిఎస్పీ రమాకాంత్



**కడప బ్యూరో సూర్యవాస్తవం:** చెడు వ్యసనా లకు బానిసై రాత్రి, పగలు ఇళ్లలో దొంగతనాలు చేస్తూకడప సబ్డివిజన్ పరిధిలో 14 దొంగతనాలకు పాల్ప డిన కరుడుగట్టిన నేరస్తుడు నగరం లోని మోచం పేటకు చెందిన షేక్ అక్బర్ ఆలీ (26) తండ్రి ఖాదర్ హు స్సేన్ ను పోలీసులు అరెస్టు చేశారు. రెండు దొంగతనాలకు సం బంధించి ఇతని వద్ద నుంచి రూ. 6.50లక్షలు విలువచేసే 135 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్చార్జి డిఎస్పీ రమాకాంత్ వివరా లు వెల్లడించారు. డిగ్రీ చదివిన షేక్ అక్బర్ ఆలీ ఎలక్ట్రిషియన్ పనులకు వెళ్తూ అందులో వచ్చిన సంపాదన చెడు అలవాట్లకు సరిపోకపోవడంతో క్రమంగా రాత్రి, పగలు ఇళ్లలో దొంగతనాలు చేస్తూ ఒంటరిగా ఉన్న మహిళల మెడలోని బంగారు చైన్లను లాక్కొని వెళ్లేవాడు. ఇలా ఇతనిపై కడప 3, టూటౌన్ పోలీసు స్టేషన్లో 3, తాలూకా పోలీసు స్టేషన్లో 4, చిన్నచౌకు పోలీసు స్టేషన్ నందు 2, చెన్నూరు పోలీసు స్టేషన్ నందు 1. వల్లూరు పోలీసు స్టేషన్ 1 కలుపుకొని 14 కేసులు నమోదు అయ్యాయి. ఈ నెల 5న ఎన్జీవో కాలనీలోని స్వరాజ్య లక్ష్మి అనే మహిళ ఇంటో ఎవ్వరూ లేని సమయంలో తాళం పగులకొట్టి రూ.4.10 లక్షలు విలువ చేసే 83 గ్రాముల బంగారు అభరణాలు దొంగలించాడు. ఈ మేరకు చిన్నచో ఆ పోలీసు స్టేషన్లో ఎఫ్ఎస్ఐఆర్ 339/2024గా కేసు నమోదు అయింది. ఈ నెల 7వ తారీఖున కూడా ఎన్జీవో కాలనీలోని ఒక వృద్ధురాలు ఒంటరిగా ఉండడం గమనించి బాడుగ ఇంటి కోసం విచారిస్తున్నట్లుగా నటిస్తూ ఆవిడ దగ్గరకు వెళ్ళి మంచినీళ్లు కావాలని అడిగాడు ఆమె మంచినీరు తెచ్చేలోగ ఆమె తన పరుపు తలగడలో దాచుకొని ఉంచిన కవర్ లోని బంగారు ఆభరణాలను దొంగలించి పారిపోయాడు. ఈమె పిర్యాదు మేరకు చిన్నచౌకు పోలీసు స్టేషన్లో క్రైం నెంబరు 341/2024గా కేసు నమోదు చేశారు. ఈ మేరకు 8వ తేదీ సాయంత్రం పోలీసులకు రాబడిన సమాచారం మేరకు ఔటర్ రింగ్ రోడ్డువద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న ముద్దాయి షేక్ అక్బర్ ఆలీని అదుపులోకి తీసుకొని బంగారు అబరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులను చేదించడం పట్ల చిన్నచౌకు సి.ఐ. తేజమూర్తి, క్రైం సి.ఐ. భాస్కర్ రెడ్డి, చిన్నచౌకు ఎస్.ఐ. రవికుమార్, హెడ్కానిస్టేబుల్ వేణు, గోపాల్, శివకుమార్, కానిస్టేబుళ్లు ఖాదర్ హుస్సేన్, ఓబులేసు, రంతుభాష, సుధాకర్, నాగరాజు, గోపాల్ ను అభినందిస్తూ వీరికి ప్రశంసాపత్రాలు ఇచ్చేందుకు ఎస్పీకి సిఫారసు చేశామన్నారు.

# బంగారు నగల కోసమే సీఐ తల్లి హత్య

- నమ్మినందుకే ఘాతుకానికి వడిగట్టాడు
- హత్య కేసులో నిందితుడి అరెస్టు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** బంగారు నగల కోసమే సిఐ తల్లి స్వర్ణకుమారిని దారుణంగా హత్య చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం డీఎస్పీ కార్యాలయంలో మదనపల్లిలో సంచలనం రేకెత్తించిన స్వర్ణకుమారి హత్య కేసులో నిందితుడి అరెస్టు వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కలికిరి మండలం, మేడికుర్తికి చెందిన స్వర్ణకుమారి (63) కు మదనపల్లి మండలం, సిటిఎం చెందిన ప్యారం శ్రీరాములతో వివాహం అయ్యింది. వీరికి కుమారుడు నాగేంద్ర ఉన్నాడు. 30 ఏళ్ల క్రితం భర్తతో స్వర్ణకుమారి విడి పోయింది. అనంతరం మదనపల్లె దేవళం వీధిలో ఇళ్లు నిర్మించుకుని ఇక్కడే స్థిరపడి కుమారుడు నాగేంద్రతో కలిసి జీవించేది. కుమారుడు పోలీస్ శాఖలో ఉద్యోగం సంపాదించి ప్రస్తుతం ధర్మవరం వన్ టౌన్ సిఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆ తరువాత స్వర్ణకుమారి జగన్ కాలనీలో మరో ఇంటిని నిర్మించి అక్కడ నివాసం ఉంటోంది. అదే ప్రాంతంలో స్వర్ణకుమారి పొరుగు గ్రామం మేడికుర్తి కి చెందిన సురేంద్ర, యల్లమ్మ దంపతులు నివాసముంటున్నారు. వీరికి కుమారుడు వెంకటేష్ ఉన్నాడు. స్వర్ణకుమారి కి వెంకటేష్ చేదోడు వాదోడు గా ఉంటూ అప్పు డప్పుడు పనుల్లో సహాయ పడేవాడు. ఈ క్రమంలో స్వర్ణకుమారి వద్ద ఉన్న నగదు, నగలపై ఆశపడ్డాడు. స్వర్ణ కుమారికి కొంతకాలంగా ఆరోగ్యం సరిగా లేకపోవడం తెలుసుకున్న ఎల్లమ్మ, వెంకటేష్ (25) ఆమె ఆరోగ్యం కుదుట పరుస్తానని చెప్పి, స్థానిక నీరుగట్టుపల్లిలోని సాయిరాం వీధి, గజ్జలకుంటలో ఉంటున్న మిత్రుడు శంకరప్ప, రవణమ్మల కుమారుడు అనిల్ తో కలిసి పథకం వేసుకున్నట్లు చెప్పారు. గత నెల 28 న గజ్జల కుంటలోని అనిల్ ఇంటికి స్వర్ణ కుమారిని వెంకటేష్ బైక్ లో తీసుకువచ్చి మంత్రాలకు సిద్ధం చేసి పూజలోకి దించాడన్నారు. కొబ్బరి నీళ్లలో మత్తుమాత్రలు కలిపి, తలపై సుత్తితో కొట్టి అంత మొందించా డన్నారు. ఈనెల రెండున ధర్మవరం సిఐ నాగేంద్ర ఫిర్యాదుతో తాలూకా సిఐ కళా వెంకటరమణ ఎస్సై చంద్ర మోహన్ కేసు నమోదు చేసి 12 రోజుల తర్వాత అదృశ్యం కేసు మిస్టరీని టెక్నికల్ సిబ్బంది రాఘవ టీం తో ఛేదించి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. వారు ఇచ్చిన సమాచారంతో మంగళవారం మదనపల్లె నీరుగట్టుపల్లెకు సమీపంలోని స్మశానంలో కొత్తగా పూడ్చి పెట్టిన మృతదేహం పైనే పాతి పెట్టగా వెలికి తీసి స్పాట్ పిఎం చేసి సీఐ కి అప్పగించిగా అంత్యక్రియలు చేయించామన్నారు. స్వర్ణ కుమారుని హత్య చేసిన నిందితులు స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఫైనాన్స్ బ్యాంకు లో అదేరోజే తాకట్టు పెట్టి రూ. 4.30 లక్షల సొమ్ము తీసుకున్నారు. అనంతరం ఆమె మృతదేహాన్ని ఓ గోనెసంచిలో వేసి, ఆరోజు రాత్రి నీరుగట్టుపల్లి సమీపంలోని స్మశాన వాటికలో అప్పటికే శవాన్ని పూడ్చి ఉన్న ఓ గుంతను తవ్వి అందులో గోనె సంచితో పాటే మృతదేహాన్ని వేసి మట్టి కప్పెట్టేసి అక్కడి నుంచి పరారయ్యారు. రెండు రోజుల తర్వాత ఆమె ఫోన్ వాడుతూ సినిమా తరహాలో శీన్ క్రియేట్ చేశారు. పోతపోలు వరకు ఆన్ చేసి అక్కడ పడేసి అక్కడి నుంచి నేరుగా తిరుపతికి వెళ్లి రేణిగుంట లో ఫ్లైట్ ద్వారా బెంగళూరుకు చేరుకొన్నారు. బెంగళూరు నుంచి రాజస్థాన్ కు పరారయ్యారు. తల్లి అదృశ్యం కావడంతో కుమారుడు నాగేంద్ర అక్టోబర్ 1 వ తేదీన తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ చంద్రమోహన్, సీఐ కళా వెంకటరమణ అదృశ్యం కేసు నమోదు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. 12 రోజుల తర్వాత ఎట్టికేలకు నిందితున్ని కర్ణాటక బెంగుళూరు లో అదుపులోకి తీసుకున్నారు. అతను ఇచ్చిన సమాచారంతో మంగళవారం నీరుగట్టుపల్లి స్మశాన వాటికలో డిఎస్పి కొండయ్య నాయుడు, సీఐ లు కళ వెంకటరమణ, రమేష్, రామచంద్ర, చాంద్ భాషా ల బృందంతో తాహసిల్దార్ ఖాజాబీ ఆధ్వర్యంలో మృతదేహాన్ని వెలికి తీసి అక్కడే స్పాట్ పోస్ట్ మార్టం నిర్వహించారు. మృతదేహాన్ని కుమారుడు సీఐ నాగేంద్ర కు అప్పగించారు. కుటుంబ సభ్యులతో కలిసి అదే ప్రాంతంలో తల్లికి అంతిమంగా అంత్యక్రియలు నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు.

# సరిపడా యూరియా ప్రభుత్వమే విక్రయించాలి



**మైదుకూరు సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గ వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని మండలాల్లో రైతులకు అవసరమైన యూరియా రసాయనక ఎరువును ప్రభుత్వమే ప్రతి రైతుకు సరళమైన ధరకు అమ్మాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ అన్నారు. మైదుకూరు రైతు సేవా సమితి నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు చొక్కం సంజీవ రాయుడు ఆధ్వర్యంలో మైదుకూరు ఏడి కార్యాలయంలో జరిగిన వినతి పత్ర కార్యక్రమానికి హాజరైన రమణ మాట్లాడుతూ ప్రైవేటు వ్యాపారులు రైతుకు అధిక ధరకు యురియాను అమ్ముతూ అది కూడా యూరియాతోపాటు అవసరం లేకున్న ఇతర రకములైన వ్యాపారి చెప్పిన ఎరువులను కొన్నప్పుడు మాత్రమే రైతులకు యురియాను అమ్ముతున్నారని అందువల్ల రైతు చాలా నష్టపోతున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు అవసరమైన రసాయనిక ఎరువులను ప్రభుత్వమే వ్యవసాయ శాఖ పరిధిలోని ఆర్ బి కే ద్వారా రైతుకు సరళమైన ధరలకు ఎరువులను అమ్మి ఆదుకోవాలని మైదుకూరు ఏడి కార్యాలయంలో ఏడి పొలం పిలుస్తోందిరా కార్యక్రమంలో అన్నలూరు గ్రామంలో ఉండడంతో కార్యాలయంలో, ఏవో సృజన కుమారికి వినతి పత్రం అందజేసి సమాచారాన్ని ఏడికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవి.రమణ, చొక్కం. సంజీవ రాయుడు, రామ్మోహన్, శ్రీనివాసులు, సుబ్బారాయుడు, గోశెట్టి రాఘవ, మూలే రామాంజనేయరెడ్డి, డియర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరికీ వ్యాయామం అవసరం



**సిద్దవటం సూర్యవాస్తవం:** జిమ్ శారీరక దృఢత్వానికి ఎంతో అవసరమని వైఎస్ఆర్సీపీ సిద్దవటం మండల యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని కడప - చెన్నై జాతీయ రహదారిలోని శ్రీ వాసవీ కళాశాలకు సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎస్ జిమ్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిమ్ కోచింగ తీసుకునేందుకు యువత జిల్లా కేంద్రానికి వెలుతున్న విషయాన్ని గమనించి జిమ్‌ను గ్రామీణ ప్రాంతాలలోని యువతకు అందుబాటులోకి తీసుకురావాలని ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా రైతువిభాగం కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మిరెడ్డి. చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, ఆలం క్రిష్ణచైనత్య, కుప్పం సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, యువకులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దు

## - జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



**కడప బ్యూరో సూర్యవాస్తవం:** నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములపై జరిగిన 57 అక్రమ రిజిస్ట్రేషన్లను వెంటనే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత తహాశీల్దార్లను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దువ్వూరు కార్యాలయములో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న జి. మృణాళిని దేవి.. ముద్దనూరులో ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్గా పనిచేస్తున్న సమయంలో ప్రభుత్వ భూములపై 57 రిజిస్ట్రేషన్లను జరిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ రిజిస్ట్రేషన్లపై స్థానిక జిల్లా రిజిస్టర్ విచారణ చేసి నివేదికను జిల్లా కలెక్టర్కు సమర్పించారు. సదరు నివేదికను పరిశీలించి ముద్దనూరు మండలంలో 53, జమ్మలమడుగు మండలంలో ఒకటి, ఎర్రగుంట్ల మండలంలో మూడు వెరసి మొత్తం 57 నిబంధనలకు విరు ద్ధంగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించారు. 26 కె ఏపీ రిజిస్ట్రేషన్ యాక్ట్, 1908 ప్రకారం ఈ 57 అక్రమ రిజి స్ట్రేషన్లను తక్షణమే రద్దు చేయాలని సంబంధిత తహాశీల్దార్లను కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

# ఏపీఎస్పీ బెటాలియన్‌లో మహిళ దర్బార్



**సిద్దవటం సూర్యవాస్తవం:** సిద్దవటం మండలంలోని 11 వ ఏపీఎస్పీ బెటాలియన్ లో బుధవారం మహిళ దర్బార్ నిర్వహించినట్లు బెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ డి.నాగేశ్వరప్ప తెలిపారు. మహిళ దర్బార్ కార్యక్రమానికి 11 వ బెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం బెటాలియన్లో పనిచేసే పోలీస్ ఫ్యామిలీలు, అమరులైన ఫ్యామిలీల యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఆర్. విల్సన్ కెర్, అసిస్టెంట్ కమాండెంట్ పిఎన్డి ప్రసాద్, బెటాలియన్ యూనిట్ డాక్టర్ దివ్య రాణి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, సిబ్బంది ఫ్యామిలీలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి విస్తృత సమావేశం



**కడప సూర్య వాస్తవం:** కడప నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన జిల్లాస్థాయి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి, మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ భాష, కడప నగర మేయర్ కే.సురేష్ బాబు, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, డిసి గోవింద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, దాసరి సుధా, మాజీ ఎమ్మెల్యేలు రఘురాం రెడ్డి, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, సుధీర్ రెడ్డి, తదితరులు ఉన్నారు. వీరు వివిధ అంశాలపై చర్చించి పార్టీ బలోపేతానికి, నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండాలని కోరారు.

# జాతీయ న్యాయ సేవాధికార సంస్థ బ్యానర్ ఆవిష్కరణ



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని పోలీస్ స్టేషన్లో సీఐ జీవన్ గంగానాథ్ బాబు, ఎస్ఐ నారాయణలు బుధవారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పౌరులు ప్రతి ఒక్కరూ తమకు జరిగే అన్యాయంలో న్యాయాన్ని పొందేందుకు అర్హులన్నారు. న్యాయం కోసం ప్రతి పౌరుడు పోలీస్ స్టేషన్కు వచ్చి తమ హక్కును సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులను మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్య పరిష్కారం కోసం ఎల్లవేళలా పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడ కూడా అన్యాయం జరగకుండా చూడడమే తమ కర్తవ్యమని సీఐ పేర్కొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )